మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com








ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 116 | 23 సోమవారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం





# భీతిల్లుతున్న పశ్చిమాసియా

- దాడులు-ప్రతిదాడులతో తీవ్రమైన పోరు
- ఇరాన్ అణు కేంద్రంపై అమెరికా-ఇజ్రాయిల్ దాడి
- హిందూ మహా సముద్రంలోని యూఎస్-బ్రిటన్ సైనిక స్థావరంపై బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన ఇరాన్
- అయోమయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్
- అదనపు దళాలను తరలిస్తున్న యూఎస్
- ఇంతటితో ఆగం : మొజ్తాబా ఖమేనీ


**నేషనలిస్ట్ వాయిస్**

మధ్యప్రాచ్యంలో పోరు రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. అమెరికా-ఇజ్రాయిల్ సేనలు శనివారం ఇరాన్‌లోని నతంజ్ అణు కేంద్రంపై దాడి చేశాయి. అయితే ఈ దాడి కారణంగా ఎలాంటి రేడియో ధార్మిక పదార్థాలూ వ్యాపించలేదనీ, ప్రజల ప్రాణాలకు వచ్చిన ముప్పేమీ లేదని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ వెల్లడించింది.

వివరాలు 2లో

# రైతు భరోసా నిధులు విడుదల

**నేషనలిస్ట్ వాయిస్ హైదరాబాద్:**



ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను ఆయన విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేశారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా.. రైతుల విషయంలో వెనుకంజ వేయడం లేదన్నారు.

వివరాలు 2లో

# ఆరు గ్యారంటీలపై అసెంబ్లీలో ప్రయివేటు మెంబర్ బిల్లు

- మహిళలకు ఫ్యాషన్ దుస్తులు
- అధికార పార్టీ ఇచ్చిన హామీకి చట్టబద్ధత కల్పించాలి
- కాంగ్రెస్, బీజేపీ మద్దతివ్వాలి :
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్ నేషనలిస్ట్ వాయిస్**



రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం అసెంబ్లీలో ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నిర్ణయించింది. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, న్యాయ నిపుణుల బృందం, లీగల్ సెల్‌తో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సమావేశాన్ని నిర్వహించారు. మాజీ ఎంపీ బి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, సోమ భరత్, మోహన్‌రావు, మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆరు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకుని అన్ని వర్గాలనూ మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.

వివరాలు 2లో

## కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ బీ టీమ్

ఆ పార్టీవి బుజ్జగింపు రాజకీయాలు

మతరాజకీయాలు చేసే గ్రూపుల మద్దతు కోరుతోంది : కేరళ సీఎం పినరయి విజయన్ విమర్శలు



02

# కేసీఆర్ కు దూరదృష్టి లేక అప్పులపాలు చేశారు : టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్: నేషనలిస్ట్ వాయిస్**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు రాష్ట్ర అభివృద్ధిపై దూరదృష్టి, విజన్ లేక ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థికంగా నాశనం చేశారని పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హోటల్ వివేరాలో డిసిసి నూతన కార్యవర్గాన్ని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అప్పుల వల్ల నేటికీ రూ.6500 కోట్ల వడ్డీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. 10 ఏళ్లు పరిపాలించి రూ.8 లక్షల కోట్ల అప్పుడు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి తోశారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేస్తే అవకాశాలు వాటి అంతట అవే వస్తాయన్నారు. భారతదేశ నిర్మాణంలో రాహుల్ గాంధీ కుటుంబం కీలక పాత్ర పోషించిందన్నారు. దేశ నిర్మాణంలో బిజెపి నాయకుల కుటుంబ సభ్యుల పాత్ర ఎక్కడ ఉందని ప్రశ్నించారు. కొద్దో గొప్పో సావర్కర్ గురించి చెప్పుకుంటే బ్రిటిష్ వారి కాళ్ళ వద్ద మోకరిల్లిన సంఘటనలు మాత్రమే ఉన్నాయన్నారు.




# నేడు రైతుభరోసా నిధులు విడుదల



- రూ.3600 కోట్లను రిలీజ్ చేయనున్న ముఖ్యమంత్రి
- నర్మెట్టలో 32 ఎకరాల్లో రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ
- ప్రారంభించినున్న సీఎం రేవంత్‌రెడ్డి నేటి నుంచి అందుబాటులోకి
- 'ఎల్లంపల్లి'ని నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- గుజరాత్‌లో పాలకు కురియన్‌లా.. ఇక్కడ ఆయిల్‌పామ్‌కు తుమ్మల : మంత్రి పొన్నం ప్రభాకర్

02

# విదేశీ జోక్యం వద్దు..

## - భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన



పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది.పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను.ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి.

మొదటి పేజీ తరువాయి

# ఆరు గ్యారంటీలపై అసెంబ్లీలో ప్రయివేటు మెంబర్ బిల్లు

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చిందని చెప్పారు. వాటికి అభయహస్తం పేరుతో చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. 2023, డిసెంబర్ ఏడున ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేశారని వివరించారు. అదేరోజు మొదటి సంతకం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించే దస్త్రంపై ఆయన తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. వారం రోజుల తర్వాత ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగంలోనూ ఆ అంశాన్ని ఉంచారని వివరించారు. రెండున్నరేండ్లయినా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆ దస్త్రం కనిపించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తేవడానికే ప్రయివేట్ మెంబర్ బిల్లును శుక్రవారం ప్రవేశపెడతామని వివరించారు. స్పీకర్ కార్యాలయాన్ని, మండలిలో చైర్మెన్ కార్యాలయాన్ని కలిసి ఈ బిల్లును అనుమతించాలని కోరతామన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపైన కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ ప్రయివేట్ మెంబర్ బిల్లును సభలో అనుమతించాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ప్రయివేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందని గుర్తు చేశారు. ప్రయివేట్ మెంబర్ బిల్లును ప్రభుత్వాలు ఆమోదించే సాంప్రదాయం రాష్ట్రంలో ఉందన్నారు. ఆరు గ్యారంటీల అమలు కోసం తాము పెడుతున్న ప్రయివేటు మెంబర్ బిల్లును కాంగ్రెస్ ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీజేపీ కూడా మద్దతివ్వాలని కోరారు. అధికార పక్షం, ప్రతిపక్షం కోరుతున్నందున ఈ బిల్లు ఆమోదం సులభంగా జరుగుతుందని వివరించారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత వస్తేనే మహిళలకు నెలకు రూ.2,500, ఆసరా పెన్షన్లు రూ.నాలుగు వేలకు పెంపు, వికలాంగుల పెన్షన్ రూ.ఆరు వేలకు పెంపు, రైతుభరోసా ఏడాదికి రూ.15 వేలు చెల్లింపు, కౌలు రైతులకు రూ.15 వేలు ఆర్థిక సాయం, విద్యార్థులకు రూ.ఐదు లక్షల వరకు విద్యా భరోసా కార్డులు అమలవుతాయని చెప్పారు. వాటికి చట్టబద్ధత కల్పిస్తున్నందున ప్రజలకు హక్కుగా మారుతుందని అన్నారు. ఒకవేళ అమలు చేయకుంటే కోర్టును ఆశ్రయించడానికి అవకాశముంటుందన్నారు. వాటిని ఇవ్వకుండా ఎగ్గొట్టడానికి అవకాశం ఉండబోదని చెప్పారు. ప్రయివేటు మెంబర్ బిల్లుకు మద్దతు కోసం అవసరమైతే సభ్యులందరికీ లేఖ రాస్తామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎమ్మెల్యేలపై ప్రజలు ఒత్తిడి తేవాలని కోరారు.

# భీతిల్లుతున్న పశ్చిమాసియా

మొదటి పేజీ తరువాయి

నతంజ్‌లోని షాహిద్ అహ్మదీ రోషన్ అణు శుద్ధి కేంద్రంపై జరిగిన దాడిని క్రిమినల్ చర్యగా ఇరాన్ అణు ఇంధన సంస్థ అభివర్ణించింది. ఈ దాడి అణ్వాయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) సహా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోందని ఆరోపించింది. యుద్ధం మొదలైన తర్వాత మొదటి వారంలో కూడా ఇదే కేంద్రంపై జరిగిన దాడిలో అనేక భవనాలు దెబ్బతిన్నాయి. గతేడాది జూన్‌లో 12 రోజుల పాటు జరిగిన యుద్ధంలో సైతం ఈ కేంద్రంపై ఇజ్రాయిల్ వైమానిక దాడులు జరిపింది. మరోవైపు హిందూ మహా సముద్రంలోని డియగో గార్సియా ద్వీపంలో ఉన్న అమెరికా-బ్రిటన్ సైనిక స్థావరంపై ఇరాన్ రెండు మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది.తద్వారా మధ్య పాచ్యానికి ఆవల కూడా దాడులు చేసే సామర్థ్యం తనకు ఉన్నదని టెహ్రాన్ నిరూపించుకుంది. అయితే ఈ క్షిపణులు గురి తప్పాయని తెలిసింది. ఇరాన్‌కు నాలుగు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న సైనిక స్థావరంపై ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులలో ఒకటి మధ్యలోనే కూలిపోగా రెండో దానిని అమెరికా యుద్ధ నౌక నుంచి ఎస్ఎం-3 ఇంటర్‌సెప్టర్ అడ్డుకుంది. అయితే అది విజయవంతమైందా లేదా అనేది తెలియరాలేదు. సైనిక స్థావరంపై దాడి జరిగిన మాట నిజమేనని అమెరికా ధృవీకరించింది. ఆసియా, ఆఫ్రికా, మధ్యప్రాచ్యంలో తన వైమానిక, నౌకా కార్యకలాపాల కోసం అమెరికా ఈ స్థావరాన్ని ఉపయోగించుకుంటోంది. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌పై గతంలో అమెరికా జరిపిన దాడులలో ఈ స్థావరం కీలక పాత్ర పోషించింది. దూర శ్రేణి బాంబర్లను ఈ స్థావరం నుంచి ప్రయోగించవచ్చు. అలాగే జలాంతర్గాములు, నిఘా కార్యకలాపాలు సహా యుద్ధ నౌకల మోహరింపునకు కూడా ఇది ఉపయోగపడుతుంది.క్షిపణులు, డ్రోన్లతో హోరెత్తిస్తున్న ఇరాన్ బహిరంగ ప్రదేశాలపైనా దాడులు చేస్తామని హెచ్చరిక ఇజ్రాయిల్ పైన, పొరుగున ఉన్న గల్ఫ్ అరబ్ దేశాలలోని ఇంధన మౌలిక సదుపాయాల పైన ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. ఇరాక్ రాజధాని బాగ్దాద్‌లోని ఇంటెలిజెన్స్ ప్రధాన కార్యాలయంపై డ్రోన్ దాడి జరిగిందని రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. బాగ్దాద్ పొరుగున ఉన్న నివాస ప్రాంతంపై కూడా డ్రోన్ పడిందని సమాచారం. బాగ్దాద్‌లో ఉన్న అమెరికా సైనిక కాంప్లెక్స్ సమీపంలో జరిగిన డ్రోన్ దాడి కారణంగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఇరాన్ వైపు నుంచి క్షిపణి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఇజ్రాయిల్ సైన్యం సహాయక బృందాలను వివిధ ప్రాంతాలకు పంపింది. టెల్ అవీవ్ సమీపంలోని బెన్ గురియన్ విమానాశ్రయం వద్ద ఉన్న ఇంధన ట్యాంకులు, రీఫ్యూయలింగ్ జెట్లపై జరిగిన డ్రోన్ దాడుల కారణంగా ఇజ్రాయిల్ సైనిక విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇరాన్ ప్రయోగించిన తొమ్మిది క్షిపణులను అడ్డుకునే క్రమంలో పడిన శకలాలు, క్లస్టర్ ఆయుధాల కారణంగా మధ్య, ఉత్తర ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని ఇజ్రాయిల్ అధికారులు తెలిపారు. 'ట్రూ ప్రామిస్-4' పేరిట జరుపుతున్న ప్రతీకార దాడులలో భాగంగా యాభై ఐదు ప్రదేశాలను లక్ష్యంగా చేసుకున్నామని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) తెలిపింది.

సౌదీ అరేబియాలోని అల్-ఖర్జ్, యూఏఈలోని అల్-దఫ్రా, కువైట్‌లోని అలీ అల్-సలేం, కుర్దిస్థాన్‌లలోని ఎర్బిల్ లో ఉన్న అమెరికా సైనిక స్థావరాల పైన, బహ్రైన్‌లోని అమెరికా ఫిఫ్త్ ఫ్లీట్ ప్రధాన కార్యాలయం పైన దాడులు జరిపామని చెప్పింది. కేవలం రెండు గంటల వ్యవధిలోనే తూర్పు ప్రాంతంపై ఇరాన్ ప్రయోగించిన ఇరవై డ్రోన్లను అడ్డుకొని కూల్చేశామని సౌదీ అరేబియా తెలిపింది. ఇరాన్‌కు చెందిన మూడు బాలిస్టిక్ క్షిపణులు, ఎనిమిది డ్రోన్లను అడ్డుకున్నామని యూఏఈ చెప్పింది. భారీ సంఖ్యలో క్షిపణులను నిర్మించే సామర్థ్యం తనకు ఉన్నదని అంటూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న పార్కులు, పర్యాటక ప్రాంతాలు వంటి బహిరంగ ప్రదేశాలపై దాడి చేస్తానని ఇరాన్ హెచ్చరించింది. నూతన సంవత్సరం వేళ ఇజ్రాయిల్ దాడులుఅటు ఇజ్రాయిల్ కూడా టెహ్రాన్‌పై పెద్ద ఎత్తున వైమానిక దాడులు జరిపింది. పర్షియన్ నూతన సంవత్సర మైన నౌరజ్‌ను ఇరాన్ ప్రజలు జరుపుకుంటున్న వేళ ఈ దాడులు జరిగాయి. హెజ్బొల్లా లక్ష్యంగా లెబనాన్ రాజధాని బీరుట్‌లో ఇజ్రాయిల్ వైమానిక దాడులు చేసింది. ఇరాన్‌లోని రమ్సార్ నగరంపై అమెరికా- ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ఓ ఇల్లు ధ్వంసం కాగా అందులో నివసిస్తున్న దంపతులు, వారి చిన్నారి మరణించారు.

### కాల్పుల విరమణను కోరుకోవడం లేదు : ట్రంప్

ఇరాన్‌తో కాల్పుల విరమణను తాను కోరుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. హార్ముజ్ జలసంధి ఏదో ఒక సమయంలో 'తనంతతానుగా' తెరుచుకుంటుందని అంటూ తమ ప్రయత్నంలో చైనా భాగస్వామి అయితే సంతోషిస్తానని వ్యాఖ్యానించారు. మూడు వారాలు గడిచినా యుద్ధం ముగిసే సూచనలు కన్పించకపోవడంతో మధ్యప్రాచ్యానికి అమెరికా మూడు అదనపు యుద్ధ నౌకలను, రెండున్నర వేల మంది ప్రత్యేక సాయుధ దళ సిబ్బందిని పంపుతోంది. ఇదిలావుండగా హార్ముజ్ మీదుగా జపాన్ నౌకలను అనుమతించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ తెలిపింది. ఈ విషయంపై టోక్యోతో చర్చలు ప్రారంభించామని చెప్పింది.

### ఇంతటితో ఆగం : మొజ్తాబా

ఇజ్రాయిల్-అమెరికాపై దాడులు క్షిపణులు, డ్రోన్లు, టార్పెడోలు, యుద్ధభూమికే పరిమితం కావని ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా మొజ్తాబా ఖమేనీ తెలిపారు. ఈద్, నౌరజ్ వేడుకల సందర్భంగా ఆయన ఓ సందేశాన్ని ఇస్తూ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. అంతర్జాతీయ సమాజ దురహంకార ధోరణిని అవిశ్రాంతంగా ప్రతిఘటిస్తున్న దేశ ప్రజానీకానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాగా ఇస్లామిక్ దేశాలన్నీ ఐక్యంగా ఉండాలని ఈద్ సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పిలుపునిచ్చారు. కాగా నౌరజ్ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. ఇరాన్ నాయకత్వానికి, ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు.

మొదటి పేజీ తరువాయి

# ఆధునిక ల్యాబ్‌తో కల్తీకి చెక్

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ కల్తీకి ఏ మాత్రమూ ఆస్కారం ఉండకూడదని అధికారులను ఆదేశించారు. తాను స్వయంగా యాత్రికులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాలని ఆదేశించారు. క్యూలైన్లలో సామాన్య యాత్రికులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఎఐ టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి క్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ యాత్రికుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ సేవలందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. యాత్రికుల విశ్వాసాన్ని చూరగొనేలా సాంకేతికతను జోడించి అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని ఆదేశించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు.

# నేడు రైతుభరోసా నిధులు విడుదల

మొదటి పేజీ తరువాయి

**నంగునూరు నేషనలిస్ట్ వాయిస్**

నేడు (ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు రూ.3600 కోట్ల రైతుభరోసా నిధులు విడుదల కానున్నాయని మార్కెటింగ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తాను వ్యవసాయ శాఖ మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసమే చేశానని అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో ఆయన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఈ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలోనే ముఖ్యమైందని అన్నారు. 32 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లను ఈ ఫ్యాక్టరీకి ఖర్చు చేసినట్టు చెప్పారు. అతి తక్కువ సమయంలో 16 నెలల్లోనే పూర్తి చేసిన దేశంలోనే మొదటి ఫ్యాక్టరీ ఇది అని అన్నారు. గతంలో రాష్ట్రంలో ఎక్కడ ఆయిల్‌పామ్ సాగు చేసినా అశ్వారావుపేటకి తీసుకెళ్లాల్సి వచ్చేదని తెలిపారు. అందుకే సిద్దిపేట జిల్లాలో తక్కువ సమయంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామన్నారు. మల్లన్నసాగర్ రాకముందే ఇక్కడ మొక్కలు నాటినట్టు తెలిపారు. కాళేశ్వరానికి జీవనాడి ఎల్లంపల్లి అని.. ఎక్కడి నుంచి ఎక్కడికి నీళ్లు తరలించాలన్నా ఇదే కీలకమని చెప్పారు. అలాంటి ఎల్లంపల్లిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. ఎల్లంపల్లి నుంచి మంచి నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే.. స్విచ్‌ను వేరే ప్రభుత్వం వాళ్లు నొక్కారన్నారు. కేంద్రం రాష్ట్రాలకు వాటాగా, హక్కుగా రావాల్సిందే ఇస్తోందని, అందులో వారు అదనంగా ఇచ్చేది ఏముంటుందని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే ఆయిల్‌పామ్ సాగును తాను ప్రమోట్ చేశానని చెప్పారు. గత ప్రభుత్వంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా నాలుగు టర్మ్‌లలో డబ్బులు వేయడం వల్ల రైతుపై రుణభారం పడిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు. పార్లమెంట్, ఉపఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే.. రెండేండ్లలో రేవంత్‌రెడ్డి ఏం చేశారో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లను రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.8.50 లక్షల కోట్ల అప్పుకు రూ.7 వేల కోట్లు వడ్డీనే కట్టాల్సి వస్తోందన్నారు. గత ప్రభుతంలో ఎన్నో హామీలు విస్మరించారని, దళితులకు మూడెకరాలు, దళితబంధు ఇవ్వలేదని అన్నారు.కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే మహాలక్ష్మీ ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందన్నారు. రైతాంగ మహోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నేడు జరిగే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ ఆయిల్‌పామ్‌కి తుమ్మల బ్రాండ్ అంబాసిడర్ : మంత్రి పొన్నం తెలంగాణలో ఆయిల్‌పామ్ అభివృద్ధికి తాను స్వయంగా ఓ రైతుగా పూర్తి కార్యదీక్షత చేపట్టానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందుకోసం అనేక సార్లు ఫ్యాక్టరీని పరిశీలించానని చెప్పారు. గుజరాత్‌లో పాలకు కురియన్ మాదిరిగా.. రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. ఉత్తర తెలంగాణలో ఈ ఫ్యాక్టరీ.. ఆయిల్‌పామ్ సాగు చేసిన వారికి ప్రధాన కేంద్రంగా ఉండబోతుందని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడంతోపాటు రిఫైనరీకి శంకుస్థాపన చేస్తారన్నారు. ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

మొదటి పేజీ తరువాయి

# కాంగ్రెస్, రాహుల్ గాంధీ బీజేపీ బీ టీమ్

**తిరువనంతపురం : నేషనలిస్ట్ వాయిస్**

కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేరళ సీఎం పినరయి విజయన్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్, రాహుల్‌గాంధీ.. బీజేపీ బీ టీమ్ అని అన్నారు. ఒక వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలుచేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేరళలో అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు తీవ్రమవుతు న్నాయి.ఇటీవల రాహుల్‌గాంధీ కేరళలో కొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర దర్యాప్తు సంస్థలు దేశంలోని అనేక మంది ప్రతిపక్ష నేతలు, నాయకులపై కేసులు నమోదుచేస్తూ, అరె స్టులు చేస్తున్నాయనీ, కానీ, కేరళ సీఎం పినరయి విజయన్‌ను మాత్రం ప్రశ్నించడంలేదని విమర్శించారు. ఈ వ్యాఖ్యలను ఇంటర్వ్యూలో ప్రస్తావించగా.. విజయన్ ఈ విధంగా స్పందించారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్‌గాంధీ.. బీజేపీకి బీ టీమ్‌గా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అంతేకాదు.. కాంగ్రెస్ పార్టీ మైనారిటీ, మెజారిటీ అంటూ దేశంలో మత రాజకీయాలు చేసే గ్రూపుల నుంచి మద్దతు కోరుతోందని అన్నారు. ఆ పార్టీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం మతతత్వానికి వ్యతిరేకమని స్పష్టం చేశా రు. మతతత్వశక్తుల నుంచి తమ ప్రభుత్వం ఎలాంటి మద్దతూ కోరదని వివరించారు. రాహుల్ గాంధీ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. గత సంఘటనల నుంచి ఆయన పాఠాలు నేర్వలేదని చెప్పారు. ఎక్సైజ్ పాలసీ విషయంలో ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారనీ, అయితే వాటిని తోసిపుచ్చిన న్యాయస్థానం ఆయనకు క్లీన్‌చిట్ ఇచ్చిందని విజయన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇది కాంగ్రెస్ అధినాయకత్వానికి, రాహుల్‌కు పెద్ద దెబ్బగా ఆయన అభివర్ణించారు.

కాంగ్రెస్ పార్టీ బీజేపీతో రాష్ట్ర, జాతీయ స్థాయిలో చేతులు కలుపుతోందని ఆరోపించారు. బీజేపీతో భాగస్వామ్యం విషయంలో కాంగ్రెస్, యూడీఎఫ్‌లు నిస్సంకోచంగా ఒక వర్గంగా మారిపోయాయని అన్నారు. శబరిమల నష్టంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను విజయన్ కొట్టిపారేశారు. ఈ దర్యాప్తు ను కేరళ హైకోర్టు స్వయంగా పర్య వేక్షిస్తోందని, ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయమైనా ఉంటే వారిని వదిలి పెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఏప్రిల్ 9న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్లను ప్రభావితంచేసే ఉద్దేశంతోనే యూడీఎఫ్ ఈ అంశాన్ని లేవనెత్తుతోందని ఆయన ఆరోపించారు. వివిధ అంశాల విషయంలో కేంద్రం కేరళ పట్ల శత్రుపూరిత వైఖరిని అవలం భిస్తోందన్నారు. కేరళలో సీపీఐ(ఎం) పార్టీకి చెందిన సీఎం పినరయి విజయన్ ఇతర పార్టీలతో కలిసి ఎల్డీఎఫ్ కూటమిగా పోటీ చేస్తున్నారు. 140 సీట్లున్న కేరళ అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

### వంటగ్యాస్ సంక్షోభానికి సైతం..

దేశంలో వంటగ్యాస్ సంక్షోభానికి కేంద్రంలో వరుసగా అధికారాన్ని చలాయించిన కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలే కారణమని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ ఆరోపించారు. జాతీయ ఆర్థిక వ్యవస్థను సైతం కుదిపేస్తున్న గ్యాస్ సంక్షోభంతో దేశ ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన ఎత్తిచూపారు. 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్, ఇప్పుడున్న బీజేపీ సైతం భారత్- ఇరాన్ గ్యాస్ పైప్‌లైన్‌ను తిరస్కరించాయని వివరించారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఈ రెండు పార్టీలూ లొంగిపోయాయని శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తీవ్రంగా విమర్శించారు. భారత్ ఇరాన్ పైప్‌లైన్‌ను తిరస్కరించడం దేశానికి తీవ్ర నష్టం కలిగించిందని పేర్కొన్నారు. దీనిని చారిత్రక తప్పిదంగా ఆయన అభివర్ణించారు.

దేశ ఇంధనభద్రతకు హామీఇచ్చే ఈ పైప్‌లైన్‌కు గట్టిగా మద్దతు ఇచ్చినందుకు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటి పెట్రోలియం మంత్రి మణిశంకర్ అయ్యర్‌ను పదవి నుంచి తొలగించి ఆ తర్వాత రాజకీయంగానూ పక్కన పెట్టిందని గుర్తు చేశారు. ఈ పైప్‌లైన్ ప్రాజెక్టును నిలిపివేయాలన్న దూర దృష్టిలేని నిర్ణయంలో కార్పొరేట్ ప్రయోజనాలు కూడా కీలకపాత్ర పోషించాయని ఆరోపించారు. ప్రయి వేటు రంగానికి లాభం చేకూ ర్చేందుకే కాంగ్రెస్‌పార్టీ అయ్యర్ స్థానంలో మురళీ దేవరను నియమించిందని పేర్కొన్నారు. ఈయన తీసుకున్న ఇంధన విధానం కార్పొరేట్లకే లాభం చేకూరిందని వివరించారు. ప్రజానుకూల ఇంధన భద్రతా విధానాన్ని ప్రకటించడానికి బదులుగా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్- కేంద్రీకృత పెట్రోలియం విధానాన్ని అవలంభించిందని విమర్శించారు. ఈ విధా నంతో భారతదేశ దీర్ఘకాలిక ఇంధన విశ్వసనీయతకు నష్టం కలిగించి ప్రయివేటు రంగానికి ప్రయోజనం చేకూర్చిందని విజయన్ ప్రకటనలో ఆరోపించారు.

వంట గ్యాస్ సంక్షోభంతో భారీ ఎత్తున ఉద్యో గాల తొలగింపు, హోటల్ పరిశ్రమలో జీవనోపాధి నష్టం వంటి ఆర్థిక పరిణామాలను బీజేపీ చూసీ చూడట్టు వదిలేస్తోందని విజయన్ తీవ్రంగా విమ ర్శించారు. కాంగ్రెస్, బీజేపీలు ప్రభుత్వరంగ చమురు కంపెనీలను పక్కనపెట్టి, రెండు ప్రయివేట్ చమురు శుద్ధి కర్మాగారాలకు గుత్తాధిపత్యం ఏర్ప రచుకునేందుకు అవకాశం కల్పించాయని పేర్కొ న్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమెరికా ఆదేశాలకు తలొగ్గి రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసిందని వివరించారు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఏర్పడిన చమురు సంక్షోభం దేశ ఆర్థిక వ్యవస్థకు ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు.

దేశ ఇధన భద్రతకు పొంచి ఉన్న ముప్పులను ముందుగా ఊహించడంలో కేంద్రం విఫలమైందని వివరించారు. సంక్షోభాన్ని అధిగ మించడానికిగానీ, ఎల్ఎన్‌జీ ఉత్పత్తి పెంచడం లోగానీ, తగినంత ముడిచమురు నిల్వలు నిర్ధారించడంలో కేంద్రం దూరదృష్టిగా ఆలోచించడంలో విఫలమైందని విజయన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చమురు సంక్షోభం ద్రవ్యోల్బణాన్ని తీవ్రతరం చేసిందని పేర్కొన్నారు. ఇది జీవన వ్యయ సంక్షోభాన్ని మరింత పెంచే ప్రమాదం ఉందనీ, అయితే దేశంలో ఇలాంటి దారుణ పరిస్థితి ఎలా ఏర్పడిందనే దానికి మాత్రం బీజేపీ వద్ద సమాధానం లేదని విజయన్ తన ప్రకటనలో వివరించారు.

# నెక్కొండలో పెరిగిపోతున్న భూ కబ్జాలు, అక్రమ నిర్మాణాలు

**నెక్కొండ 22 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భూ కబ్జాలు రోజురోజుకు ఎక్కువ అవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఫ్లాట్లు చేసి ప్రైవేటుగా అమ్ముకుంటూ కోట్లు వెనకేస్తున్నారు. రాజకీయ అండతో చర్చి, దేవాలయాలకు సంబంధించిన స్థలం కొంతమంది ఆక్రమించుకోవడం జరిగింది. మరికొందరు బడా నాయకులు చర్చి స్థలం మొత్తం నాదే అని గత వందల సంవత్సరాల క్రితం చరిత్ర కలిగిన లూథరన్ చర్చి స్థలం నాది అని ఒక ప్రముఖ జిల్లాస్థాయి రాజకీయ నాయకుడు. గతంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ కి రెండు సార్లు సర్పంచ్ గా గెలిచి అప్పుడు గుర్తుకు రాని చర్చి స్థలం క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రవర్తిస్తున్నారు. క్రైస్తవులు చర్చి స్థలాన్ని ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు మానవతా దృక్పథంతో పరిరక్షించాలని వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెక్కొండ మండల కేంద్రంలో భారీ ర్యాలీ ప్రదర్శన చేయడం జరిగింది.


**రామాలయం కాలనీలో కూడా భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలు:**

నెక్కొండ మండల కేంద్రంలోని రామాలయం వెనుక గల కాలనీలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారి యొక్క భూములను ఓ వ్యక్తి ఆక్రమించి మరుగుదొడ్డి నిర్మించడం జరిగింది. భూమిని కోల్పోయిన వ్యక్తి రెవిన్యూ అధికారులకు పోలీసు అధికారులకు మానవ హక్కుల కమిషన్ కు ఇటీవల ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ ఆర్థిక సహాయంతో ఒక రైతు వద్ద నుండి కొనుగోలు చేసి ప్రభుత్వం ఇండ్ల స్థలాలను పంచింది. అమ్మిన అట్టి రైతుకు ఇప్పటికీ ఈ స్థలం రైతు పేరిట ఉండి రైతుబంధు, రైతు బీమా వ్యవసాయ పంట నష్టపరిహారం కూడా అందుతుందని ప్రజలు గుసగుసలు అనుకుంటున్నారు. ప్రభుత్వ వ్యవసాయ రికార్డుల ప్రకారం వ్యవసాయ భూమిగా, వాస్తవంగా మాత్రం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీగా ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాలనీలో కాలనీ భూములు రిజిస్ట్రేషన్ కావు. కానీ నిబంధనలను తుంగలో తొక్కి కొందరు ఇండ్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవడం జరిగింది. ప్రభుత్వం ద్వారా రుణాలు కూడా తీసుకోవడం కూడా జరుగుతుంది. 1989 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీలను అవమానం చేసి భూమిని ఆక్రమించిన, వారి స్థలాలలో మలమూత్రాలు విసర్జించిన 1989 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం నేరం అవుతుంది. కానీ ఈ కాలనీలో ఎస్సీల కులానికి చెందిన వ్యక్తుల స్థలాలలో ఏకంగా మరుగుదొడ్లు కూడా నిర్మించడం జరిగింది. రెవిన్యూ రికార్డుల ప్రకారం న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తూ పై అధికారులకు రెవిన్యూ కార్యాలయంలో రికార్డులు లేవు అని ఫిర్యాదు చేసిన దరఖాస్తుదారులకు తీయని సమాధానం ఇస్తున్నారు. నెక్కొండలో భూ కబ్జాల విషయంలో నష్టపోతున్న భూమి యజమానులు పెద్దమనుషుల చుట్టూ తిరిగి తిరిగి అధికారుల చుట్టూ తిరిగి తిరిగి ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుంది. వరంగల్ జిల్లా కలెక్టర్ నెక్కొండలోని భూమి కబ్జాల గురించి అట్టి సమస్యలను పరిష్కారం చేసి పేదలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ అవసరమైతే హైకోర్టు న్యాయవాది చేత విచారణ జరిపించాలని క్షేత్రస్థాయిలో వెళ్లి రెవిన్యూ రికార్డులను పరిశీలించి న్యాయం చేయవలసిందిగా ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నారు.

# స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ కు సన్మానం

**సుల్తానాబాద్ మార్చి-22 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ స్వర్ణకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ను ఆదివారం వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్, సత్తయ్య, ఈశ్వర చారి, ప్రభాకర్, కాసర్ల రాజమౌళి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు..




# మేడారంకు జాతీయ హోదా కల్పించాలి కొత్వాల

## మేడారంలో సమ్మక్క సారలమ్మ పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

తెలంగాణా రాష్ట్రంలో గిరిజన, ఆదివాసీల ఆరాధ్య దేవతలు సమ్మక్క సారలమ్మ దేవాలయం మేడారంకు జాతీయ హోదా కల్పించాలని లిరాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం రాష్ట్రంలోని ములుగు జిల్లా మేడారంలోని సమ్మక్క సారాలమ్మ దేవాలయాన్ని కొత్వాల ఆయన సతీమణి కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 46 వ డివిజన్ కార్పొరేటర్ విమలాదేవి కుమారుడు, కుమార్తె, అల్లుడు, మనుమరాలు, లివిమలాదేవి తండ్రి కీర్తి శేషులు వనమా చిన్న వెంకటేశ్వరరావు సతీమణి వనమా రాజేశ్వరి, కూమరులు వనమా సత్య శ్రీనివాసరావు, వనమా సత్యనారాయణ, వనమా సంపత్ కుమార్ కోడళ్ళు, మనుమల్లు, మనుమరాండ్రు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ దేశంలోనే అత్యంత ప్రజధారణ గల దేవత సమ్మక్క సారలమ్మ అని అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు హాజరవుతారని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో లికొత్వాల, కీ“శే“వనమా చిన్న వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## మాజీ ఎమ్మెల్యే రంపచోడవరం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**

పోలవరం రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం గుండాల సర్పంచ్ సీతాలక్ష్మి రాము కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ మాజీ ఎమ్మెల్యే మరియు రంపచోడవరం నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాగులపల్లి ధనలక్ష్మి ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకా వెంకటేష్ కామేశ్వరి, జెడ్పిటిసి ఉబ్బా సుస్మిత , మండల పార్టీ అధ్యక్షులు అకుల వెంకట రామారావు , చింతూరు జెడ్పిటిసి చిచ్చడి మురళి చింతూరు ఎంపీపీ అమల ,చింతూరు మండల పార్టీ అధ్యక్షులు వై రామలింగారెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి కురినాల బుజ్జి ,ఎంపీటీసీ రెడ్డి ఎంపీటీసీ అంజలి ,చింతూరు సర్పంచ్ కారం కన్నారావు నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు రేవతి మండల మహిళా అధ్యక్షురాలు గుడిమల్ల నాగలక్ష్మి ,మండల యూత్ ప్రెసిడెంట్ తోట శశికుమార్ మండల కార్యదర్శి నరసింహారావు చల్ల మణి కాకాని సురేష్ రాము ప్రదీప్ , విజయ్ రెడ్డి రామ్ ప్రసాద్ తదితరులు పాల్గున్నారు.



# రైతు సంక్షేమమే లక్ష్యం రైతు భరోసాతో అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే జారె

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.**



అశ్వారావుపేట నియోజకవర్గ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా రేపటి నుంచి ఆర్థిక సహాయం అందనుందని గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు. ఈ పథకం కింద నియోజకవర్గంలో మొత్తం 45,456 మంది రైతులు లబ్ధి పొందుతూ, సుమారు రూ. 25.39 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నిధులను ప్రభుత్వం మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. మండలాల వారీగా లబ్ధిదారులు, నిధుల వివరాలు ఇలా ఉన్నాయి:అన్నపురెడ్డిపల్లి మండలం 4,838 మంది రైతులకు రూ. 2.63 కోట్లుఅశ్వారావుపేట మండలం 12,950 మంది రైతులకు రూ. 7.34 కోట్లుచంద్రుగొండ మండలం 6,067 మంది రైతులకు రూ. 3.26 కోట్లుదమ్మపేట మండలం 11,272 మంది రైతులకు రూ. 6.31 కోట్లుములకలపల్లి మండలం 10,329 మంది రైతులకు రూ. 5.86 కోట్లుఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, రైతుల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ రైతులకు అండగా నిలుస్తూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం ప్రభుత్వం రైతు పక్షపాతాన్ని చాటిచెబుతోందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న అశ్వారావుపేట నియోజకవర్గ రైతులందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు మహోత్సవనికి హాజరైన మంగళపర్తి రైతులు

## రైతుల సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది

**మెదక్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్మార్చి22**

సిద్దిపేట జిల్లాలో ఏర్పాటుచేసిన రైతు మహోత్సవనికి హాజరైన మంగళపర్తి రైతులు రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుంది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్దిపేట జిల్లాలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించి అనంతరం 50 వేల మంది రైతులతో నిర్వహించిన రైతు మహోత్సవం బహిరంగ సభలో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల ఖాతాలో 3600 కోట్ల రూపాయలు రైతు భరోసానిధులు విడుదల చేసి భారీ సభను ఉద్దేశించి మహిళా సాధికారత సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు హాజరైన రైతుల్లో గ్రామ సర్పంచ్ బి. సంధ్యారామ కృష్ణారావు యువ రైతులు వంశా అధికారులు తదితరులు ఉన్నారు





# తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఘనంగా

## పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతు సంబరాల పేరుతో తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రారంభమైంది. పెద్దదగడ గ్రామానికి చెందిన దాతల సహకారంతో ఈ పోటీలు నిర్వహించగా, మేకల సహదేవుడు రూ.40,000, పోచమోని పెద్ద వెంకటస్వామి రూ.15,000, చెన్నమోని గంగయ్య యాదవ్ రూ.10,000, కన్నమోని శంకరయ్య యాదవ్ రూ.5,000 నగదు ఈ దాతల సహకారంతో ఆటల పోటీలు నిర్వహిస్తూ బహుమతులను అందించారు. అలాగే మరణించిన వారి జ్ఞాపకార్థం కూడా బహుమతులు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్ , గ్రామ పెద్దలు పూజలు నిర్వహించి ఈ ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. పోటీలను చూడటానికి భారీగా ప్రజలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పెద్దదగడ గ్రామానికి చెందిన చెన్నమోని గంగన్న మొదటి బహుమతి రూ.20,000ను కైవసం చేసుకున్నారు. కొప్పునూర్ గ్రామానికి చెందిన నంది మధుసూదన్ రెడ్డి ద్వితీయ బహుమతి రూ.15,000ను గెలుచుకోగా, మూడవ స్థానంలో నిలిచి రూ.10,000ను కూడా సాధించారు. జటప్రోలు గ్రామానికి చెందిన కుమ్మరి దర్గయ్య నాలుగో బహుమతి రూ.5,000ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, గ్రామ ఉపసర్పంచ్ మొలకలపల్లి రమేష్, మేకల సహదేవుడు, పోచమోని శ్రీహరి, చెన్నమోని గంగ, కన్నమోని శంకరయ్య, కన్నమోని శ్రీను, కరాల వెంకటేష్, గోడ దర్గయ్య, బొల్లు నరసింహ, మేకల నరేష్, పోచమోని శేఖర్, గోడ ఎల్లస్వామి, సి.రాజు, మల్లేష్, జింకల కృష్ణ, పెద్దతగడ గ్రామ రైతులు, రైతు కమిటీ సభ్యులు, క్రీడల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.





# రైతు భరోసా నిధులు విడుదల

**హైదరాబాద్:**

ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. రైతు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయంగా అందించే రైతు భరోసా నిధులను ఆయన విడుదల చేశారు. ఈ పథకం కింద 1.50 కోట్ల ఎకరాలకు సాయం అందించేందుకు రూ.9 వేల కోట్లను ప్రభుత్వం సమకూర్చింది. సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన సభలో తొలి విడతగా రూ.3,590 కోట్లు విడుదల చేశారు. ఆదివారం సెలవు కావడంతో సోమవారం అన్నదాతల ఖాతాల్లో జమవుతాయని చెప్పారు. ఇరవై రోజుల అనంతరం రెండో విడతలో రూ.2,650 కోట్లు, మూడో విడతలో రూ.2,760 కోట్లు విడుదల చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఆర్థిక సమస్యలు ఇబ్బంది పెడుతున్నా.. రైతుల విషయంలో వెనుకంజ వేయడం లేదన్నారు.

“వరికి బోనస్ ఇస్తున్నాం. వరదల వల్ల నష్టపోతే పరిహారం ఇస్తున్నాం. రైతుల కోసం ఇప్పటివరకు రూ.1.40 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రాష్ట్రంలో పంటల విధానంలో మరిన్ని మార్పులు రావాలి. గతంలో రంగారెడ్డి జిల్లాలో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు బాగా పండించేవారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం వల్ల ఆ జిల్లాలో పంటల సాగు తగ్గింది. కూరగాయలు, పండ్లు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. కేంద్రం 50 లక్షల టన్నుల వరి మాత్రమే కొంటామని చెప్తోంది. పంటమార్పిడి ద్వారా మాత్రమే.. వ్యవసాయం లాభసాటి అవుతుంది. సిద్దిపేటలో నిర్మించిన ఫ్యాక్టరీ కొడంగల్‌లోనూ నిర్మించాలని మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేస్తున్నా. నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ రైతులను ఆదర్శంగా తీసుకొని రైతులంతా ముందుకెళ్లాలి. తెలంగాణలో ఒక్కో జిల్లా.. ఒక్కో పంటకు ప్రసిద్ధి. రాష్ట్రంలో సారవంతమైన భూములున్నాయి.. కష్టపడే రైతులు ఉన్నారు. మన పంటలను ఎగుమతి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది.

ప్రజలకు ఇచ్చే నిధుల విషయంలో వివక్షచూపే సీఎంను కాదు. వచ్చే ఎన్నికల్లో సిద్దిపేటలోనూ కాంగ్రెస్ గెలవాలి. ఇక్కడి నుంచి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తా. గత పాలకులు విపక్షనేతల నియోజకవర్గాల పట్ల వివక్ష చూపించారు. నేను నేతలతో వ్యతిరేకిస్తాను గానీ, ప్రజల పట్ల వివక్ష చూపను. సిద్దిపేటకు కూడా నిధులు భారీగా ఇచ్చాను. వివక్ష చూపే వ్యక్తినయితే.. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని కొడంగల్‌కు తీసుకెళ్లేవాడిని. కాంగ్రెస్ ప్రజలు బీఆర్ఎస్‌కు రెండుసార్లు అధికారం మీకు ఇచ్చారు.. మాకు రెండు సార్లు ఇస్తారు.” అని రేవంత్ అన్నారు.

# సంపాదకీయం

## కల్తీ ముప్పు!

మొన్న సికింద్రాబాద్‌లో ట్రాన్స్‌పోర్ట్ దాడుల్లో రెండువేల ఆరువందల కిలోల నకిలీ పన్నీర్ పట్టుబడింది. తీగలాగితే డొంక కదిలినట్టుగా దీని ఆధారంగా మరికొన్నిచోట్ల తనిఖీలు చేయగా మరో మూడువేల కిలోల పన్నీర్ దొరికింది. ఈ పన్నీర్‌ను హోటళ్లు, క్యాటరింగ్ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్టు విచారణలో వెల్లడైంది. తయారీలో రసాయనాలు, నాణ్యతలేని పదార్థాలు ఉపయోగించినట్లు అధికారులు గుర్తించారు. నిన్న జియాగూడలో డెబ్బయి రెండు డ్రమ్ముల కల్తీ పచ్చడి పట్టుకున్నారు. అంతకుముందు కూడా పలుచోట్ల చేసిన సోదాల్లో నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, కల్తీ మిర్చిపొడి, పసుపు, గడువు ముగిసిన ఆహారపదార్థాలు పట్టుబడ్డాయి. ఈ వరుస ఘటనలతో నగరంలో ఆహారభద్రతపై ఆందోళన మొదలైంది. ఈ యాంత్రిక జీవనంలో చాలామంది హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లను ఆశ్రయిస్తున్నారు. దీన్నే ఆసరగా చేసుకున్న అక్రమార్కులు కల్తీదందాకు యథేచ్ఛగా తెరలేపుతున్నారు. పండగ సీజన్‌లలో ఇది మరీ ఎక్కువగా ఉంటోంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం ఏం చేస్తోందన్నదే ఇక్కడ ప్రశ్న. ఎవరో సమాచారమిస్తే తప్ప నేరుగా పట్టుకోలేని నిద్రావస్థలో అధికార యంత్రాంగం ఉండటం శోచనీయం! ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్న కల్తీ ఆహార దందాలను ప్రజల ఆరోగ్యంపై పెరుగుతున్న దాడిగానే భావించాలి. రోజువారిగా వినియోగించే ఆహారపదార్థాల్లోనే నకిలీ, కల్తీ పదార్థాలు కలిపి విక్రయించడం సామాన్య ప్రజల జీవన భద్రతకు సవాల్‌గా మారింది. పాలు, నెయ్యి, నూనెలు, మసాలాల వంటి ఎక్కువ అవసరమైన వస్తువులే కల్తీకి గురవుతున్న పరిస్థితి నెలకొంది. భారీ స్థాయిలో నకిలీ ఆహార పదార్థాలను నిల్వచేసి ఉంచడంలో కేవలం వ్యాపారుల దురాశే కాకుండా, ఇందులో ప్రజల ఆరోగ్యంతో ఆటలాడే క్రూరత్వం కూడా కనిపిస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలనుకునే ఆశతో కొంతమంది నాణ్యతను పూర్తిగా పక్కనపెట్టి ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగించడం అత్యంత ప్రమాదకరం. రసాయనాలు కలిపిన పచ్చళ్లు, నిల్వ కోసం వాడే హానికర పదార్థాలు, కృత్రిమ రంగులు ఇవన్నీ శరీరంపై నెమ్మదిగా విషంలా పనిచేస్తాయి. జీర్ణసమస్యలు, కాలేయ వ్యాధులు, క్యాన్సర్ వరకు దారితీసే ప్రమాదం ఉంది. పిల్లలు, వృద్ధులపై తీవ్ర ప్రభావం కలిగిస్తాయి. ఫుడ్ పాయిజన్ కేసులు పెరగడానికి కూడా ఆహార పదార్థాలలో నాణ్యత లేకపోవడమే ప్రధాన కారణం. ఇంకా పలుచోట్ల చేసిన తనిఖీల్లో మూడు వేల కిలోల కల్తీ నెయ్యి పట్టుబడింది. పదకొండు వందల కిలోలకు పైగా కల్తీ జింజర్-గార్లిక్ పేస్ట్ స్వాధీనమైంది. వీటిలో సిట్రిక్ యాసిడ్, ఇతర రసాయనాలు కలిపి తయారు చేసి హోటళ్లకు సరఫరా చేస్తున్నట్టు వెల్లడైంది. జియాగూడలో నకిలీ పచ్చళ్ల కేంద్రంపై చేసిన దాడిలో పాడైన కూరగాయలు, అతి తక్కువ నాణ్యత గల పదార్థాలతో తయారు చేస్తున్నట్టు నిర్ధారణ అయింది. బోరబండ, సికింద్రాబాద్‌లో పెద్దస్థాయిలో అనధికార యూనిట్లు, గోదాములు బయటపడటం చూస్తే ఇదంతా వ్యవస్థీకృత మాఫియాలా కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికే కాదు, సమాజానికే ముప్పుగా మారుతోంది. కల్తీ ఆహారం కేవలం నాణ్యత సమస్యే కాదు, అది నేరపూరితం. ఇది ప్రభుత్వ పర్యవేక్షణ లోపమే తప్ప వేరేకాదు. ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికార యంత్రాంగం హడావిడి చేస్తుంది తప్ప, దీనికి శాశ్వత పరిష్కారం చూపడటం లేదు. దాడులు జరిగినప్పుడు తప్ప, ఆ తర్వాత యథావిధిగా సాగడం పరిపాటిగా మారింది. బీఎన్ఎస్, ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం కల్తీ ఆహారం లేదా డ్రింక్స్ అమ్మితే కనీసం ఆరునెలల జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించాలి. తీవ్రమైన అనారోగ్యానికి గురైనా, ప్రాణాపాయం ఏర్పడినా జైలు, లేదా జీవితఖైదు విధించే అవకాశం ఉంది.ఈ లెక్కన ఎంత మందిని శిక్షించారు? ఎన్ని కేసులు నమోదు చేశారు? వేళ్లపై లెక్కకట్టేలా కూడా ఉండవంటే అతిశయోక్తికాదేమో! ఇలా చూస్తే పచ్చళ్లు, పేస్ట్‌లు వంటి రోజువారి ఆహార పదార్థాలన్నీ కల్తీకి గురవుతున్నాయి. అంటే, మన ప్లేట్‌లో పడే ప్రతిపదార్థం కూడా ఇప్పుడు అనుమానాస్పదంగా మారుతోంది. ఇందులో వినియోగదారుల పాత్రను కూడా తీసిపారేయలేం. తక్కువ ధరల ఆశతో నాణ్యత లేని ఉత్పత్తులను కొనుగోలు చేయడం ద్వారా ఈ నకిలీ దందాను మనమే ప్రోత్సహిస్తున్నట్టు అవుతోంది. సరైన ప్రమాణాలు ఉన్న ఉత్పత్తులను ఎంపిక చేయడం, ప్యాకింగ్ తయారీ తేదీ, ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తించడం, తయారీ లేబుల్లను గమనించడం అత్యంత అవసరం. కల్తీ ఆహార దందాను అరికట్టాలంటే కేవలం దాడులు సరిపోవు. కఠినమైన శిక్షలు వేగవంతమైన న్యాయప్రక్రియ, ప్రజల్లో అవగాహన- ఈ మూడు కలిసొస్తేనే ఫలితం ఉంటుంది. లేదంటే 'కల్తీ ఆహారం' అనే ముప్పు మన సమాజాన్ని నిశ్శబ్దంగా కబలిస్తూనే

# పెబ్బేరు సంత పై ఈగ వాళ్లనివ్వకుండా చూసుకునే బాధ్యత నాది!!

### దోచేయాలని చూసిన దొంగలే నేడు నీతిమంతులుగా మాట్లాడడం విడ్డూరం!!
### పెబ్బేరు సంత వివాదం దేవాదాయ శాఖకు పూజారులకు మధ్య నడుస్తోంది!!
### కోర్టును గౌరవిస్తూ ఎవరికి అన్యాయం చేయకూడదు అన్న ఆలోచనతోనే ముందుకెళ్తున్నాం!!
### తప్పులు చేసి నీతులు మాట్లాడే పాలకుండా కాడి దొంగ పిల్లలు మాటలు నమ్మకండి!! ఎమ్మెల్యే మేఘారెడ్డి





**నేషనలిస్ట్ వాయిస్‌వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి చరిత్రలో సురవరం నుంచి మొదలు పెడితే చివరిగా చిన్నారెడ్డి వరకు ఎమ్మెల్యేలంతా తులసి మొక్కలుగా పూజింపబడితే పదేళ్ల నియంత పాలన చేసిన ఒకే ఒక్కడు మాత్రం గంజాయి మొక్కల తయారయ్యాడని అలాంటి గంజాయి మొక్కను పీకి అవతల పడేయాలని వనపర్తిని కాపాడుకుందాం వనపర్తిని మార్చుకుందామని 2023 లో జరిగిన ఎన్నికల్లో ప్రజలను కోరితే పీకి అవతల పరేశారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి గత ఐదు సంవత్సరాలు అధికారం అప్పగిస్తే పాలకొండ దగ్గర దొంగ పిల్లిని కాపలా పెట్టినట్లు నియోజకవర్గంలోని సంపద నంత దోచుకున్నాడని ఆయన విమర్శించారు ప్రస్తుతం జరిగిన ఎమ్మెల్యే ఎంపీ గ్రామ సర్పంచ్ మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీ సాధించిందని ఆ రిజల్ట్స్ తో మైండ్ దొబ్బి కొంతమంది రండలు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారని అలాంటి మాటలు మాకు కూడా మాట్లాడడానికి వచ్చునని మేం కూడా తెలంగాణ వనపర్తి గడ్డపైనే పుట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు నియంత పాలన నడిచిన రోజునే ఎక్కడ భయపడలేదని తాను గుండు సూదితో కూచితే నేను గడ్డపారతో కుచ్చుతానని బాహాటంగా చెప్పి మరి చేశామని ఎమ్మెల్యే అన్నారు ఇప్పటికీ అదే స్టాండ్ మీద ఉన్నామని ఆయన చెప్పారు తామెప్పుడు ఎవరిని అగౌరపరిచే విధంగా మాట్లాడలేదని కొందరు వెధవలకు వాళ్ళ భాషలోనే చెబితేనే అర్థం అయ్యేటట్లు ఉందని నేడు ఈ విధంగా మాట్లాడవలసి వస్తుందని ఆయన అన్నారు పెబ్బేరు సంత స్థలంలో పూజారుల తరఫున న్యాయవాదిని తానేనని ఒప్పుకోవడం జరిగిందన్నారు 100 సంవత్సరాలుగా వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన ఈనామ్ భూమి అది అని అందరికీ తెలుసునని అప్పటినుంచి ఇప్పటివరకు సంత ప్రశాంతంగా కొనసాగిందన్నారు 1973 లో ఒక ప్రొసీడింగ్ వచ్చిందని 392 సర్వే నెంబర్లు 15 ఎకరాలు, సర్వేనెంబర్ 405 లో 15 ఎకరాల భూమి మొత్తం 30 ఎకరాల 19 గుంటలు వేణుగోపాల స్వామి దేవుడిపై ఆయన దూపదీప నైవేద్యాల కోసం కేటాయించబడి ఉన్నది ఆ గుడి ద్వారా వచ్చే ఆదాయంతో పూజారులు వాళ్ళ జీవనాన్ని కొనసాగించేందుకు కేటాయించారు అని చెప్పారు తదంతరం వేణుగోపాల స్వామి ఆలయానికి సంబంధించిన రిజిస్టర్లలోని కాస్ర పహానిలో దేవుడు వేణుగోపాల స్వామిని మనిషి వేణుగోపాలస్వామిగా చిత్రీకరించి రాశారని అది చేసిన ఎవరు చేసింద్రు ప్రజలకు అర్థమైపోతుందన్నారు పూజార్ల తరపు న్యాయవాదికి పూర్తిగా తెలుసునని విమర్శించారు ఈ భూమికి సంబంధించి మహబూబ్నగర్, గద్వాల ఆర్డివోలు సైతం ఈ భూమి పూర్తిగా వేముల గోపాల స్వామి ఆలయానికి సంబంధించింది అని సూచిస్తూ ప్రభుత్వా పరమైన ప్రొసిడింగ్ ఇవ్వడం జరిగిందన్నారు ఈ క్రమంలో గత 30, 40 సంవత్సరాలుగా ఎంతో ప్రశాంతంగా కొనసాగిన పెబ్బేరు సంత 2014 వరకు ఎంతో ప్రశాంతంగా కొనసాగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు 100 సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న ఆ సంతస్థలం ఈ గంజాయి మొక్క కు ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ పదవి రాగానే వివాదాస్పదంగా మార్చారని ఆయన పేర్కొన్నారు ఈయన అధికారంలో ఉన్న సమయంలోనే వారసులొచ్చారు, దేవదాయ శాఖకు సరెండర్ చేస్తారు ఇంకోటి ఇంకోటి వాళ్ళ ఇష్టానుసారంగా చేసిన విషయాలన్నీ పెబ్బేరు ప్రజలకు తెలుసునని ఆయన అన్నారు ఆలయ పూజారుల అడ్వకేటునైన నేనే ఈ సమస్యను పరిష్కరిస్తానని 12 నుంచి 15 ఎకరాలలో సంతకు సరిపోతుందని మిగతాది పూజారుల పేరు మీద చేద్దామని ఒక ప్లాన్ ప్రకారంగా ఆ స్థలాన్ని దొబ్బేచ్చేందుకు వ్యూహాలు రచించారు ఈ క్రమంలో గిఫ్ట్ డిడి కింద రిజిస్ట్రేషన్ చేసేది ఉంటే అది పెబ్బేరు మున్సిపల్ పేరున చేయాల్సి ఉంటుంది కానీ ఆయన అలా చేయలేదు మళ్లీ నేనే గెలుస్తానని, అప్పుడు ఈ స్థలాన్ని దొబ్బియొచ్చని పెబ్బేరు ఎమ్మార్వో పై రిజిస్ట్రేషన్ చేయించారు ఈ క్రమంలో పూజారులకు గిఫ్ట్ డిడి కింద మండల పరిధిలో ఎక్కడైనా దానికి సరితూగే స్థలాన్ని సూచించాలన్నదే దాని ఉద్దేశంఅయితే అప్పటికే పదవిలో ఉన్న ఆయన ఏడు నెలలు తన పదవీకాలం ఉన్న రాష్ట్రంలోనే నెంబర్ ఫోర్ అనేది చెప్పుకునే తనకి వారికి ఆల్టర్నేట్ ల్యాండ్ చూయించేందుకు సమయం లేకపోవడం విడ్డూరంఅట్లా చెయ్యకపోగా కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారులపై పెట్టనంచేలాయించి ఆపించిందే కాక రాత్రికి రాత్రి కలెక్టర్ ట్రాన్స్ఫర్ చేసిన ఘనత ఈ ప్రబుద్ధుడిదని ఆయన ఎద్దేవా చేశారు తమకు అనుకూలంగా ఉన్న అధికారులకు అడిషనల్ కలెక్టర్ గా పదవులను కట్టబెట్టి వీరు స్థలానికి సంబంధించిన ప్రొసిడికులు పొందారు అందుకు సంబంధించిన ఈవిడెన్సులన్నీ మన దగ్గర ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు ఎన్నికల సమయంలో తాము చెప్పిన మాటకు ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని సొంత స్థలానికి సంబంధించి 30 సంవత్సరాల నుంచి దేవదాయ శాఖ కోర్టును ఆశ్రయించిందని ఇంకా దేవదాయ శాఖకు మధ్యల ఇందుకు సంబంధించిన సమస్య కొనసాగుతూనే ఉందని ఆయన అన్నారు సొంత స్థలాన్ని కాపాడుకుంటామని చెప్పి నేటికీ అందులో ఎవరి చేయి పెట్టకుండా చూసిన ఘనత తమదేనని ఎమ్మెల్యే అన్నారుపూజారుల తరఫున న్యాయవాదివి నువ్వే కదా పూజారులకు దక్కింది అని కోర్టు చెప్పిందని చెబుతున్నారు కదా మరి మీరు పొజిషన్లకు ఎందుకు పోతలేరో చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు నేను ఎమ్మెల్యే అయిన తర్వాత 2024 లో సంతస్థలం సంతకెటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రకి లెటర్ రాశారని ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి కూడా జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ క్రమంలో పొజిషన్ను పూజారిలే ఉంటే దేవదాయ శాఖతో మాట్లాడి ఇందుకు సంబంధించిన సమస్యను పరిష్కరించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారుఇదిలా నడుస్తుండగానే ఎమ్మెల్యేగా తానే పూజార్ల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నిద్దామని వెళ్లే క్రమంలో ఈ పాలకాడి పిల్లి ఆయన పూజారి తరుపు అడ్వకేట్ ఎమ్మెల్యేకి సహకరించొద్దని, మెసేజ్లు పెట్టిన దరిద్రుడు సంతపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారుమెసేజ్లు పెట్టలేదని తడి బట్టలతో వేణుగోపాల స్వామి గుడిలోకి వచ్చి ప్రమాణం చేయాలని నేనైనా వస్తారని ఎమ్మెల్యే సవాలు విసిరారుఇది జరిగిన ఆరు నెలల తర్వాత స్థల ఓనర్లమని ఎవరైతే చెబుతున్నారో వారు మాకు ఈ 15 ఎకరాలకు బదులుగా హైదరాబాద్ పట్టణ శివారులో ఎక్కడైనా స్థలం కేటాయించమని కోరుతూ లెటర్ రాశారని ఎమ్మెల్యే చెప్పారుమరి వారి తరఫున ఒకాలత్ పుచ్చుకున్న అడ్వకేట్ నువ్వే కదా మరి లెటర్ ఎందుకు రాయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే ప్రశ్నించారువారు రాసించిన లెటర్ ఆధారంగానే దాన్ని బేస్ చేసుకుని నేను నా లెటర్ ఐడి పై అదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినట్టు ఎమ్మెల్యే చెప్పారుదాంతో ప్రస్తుతం ఉన్న కలెక్టర్ పెబ్బేరు పరిధిలో ఎక్కడైనా స్థలం చూసి గిఫ్ట్ డిడికి తగ్గట్టుగా ల్యాండ్ కేటాయించడానికి చూస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారుమిగతా స్థలానికి సంబంధించిన విలువ 22 కోట్ల రూపాయలను ప్రభుత్వం తరఫున వస్తే అది ఎవరికీ ఇవ్వాలని మరో సందిగ్గం నెలకొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారు కోర్టులో ఉన్న వ్యాజ్యం పరిష్కారమైన నాడు ఎవరికి స్థలం వస్తే వారికి అమౌంట్ అందజేద్దామని చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఉన్నతాధికారులతో చర్చించి తీసుకున్న చివరి నిర్ణయం మీదని ఆయన చెప్పారు మెసేజ్లు పెట్టిన ఫోన్ నెంబర్ను విరగొట్టి చెరువులో పడిసిన వ్యక్తి ఎవరని ఆయన ప్రశ్నించారుదొంగ పనులు చేసిన వ్యక్తి కదా సిమ్ కార్డు పడేసేది అని ఆయన అన్నారుఇప్పటికైనా ప్రసక్తే లేదని ఎమ్మెల్యే అన్నారుపెబ్బేరు సంత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో నడుస్తోందని చిట్టచివరి వరకు అంతస్థలం పెబ్బేరు సంతకే దక్కేల చూస్తామని ఆయన అన్నారుమొన్న ఈ మధ్యన మెడికల్ కాలేజ్ దగ్గరికి వెళ్లారని ఇక్కడ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్ట రాదని నీతులు చెబుతున్నాడని ఆయన అన్నారుకరీవేన రిజర్వాయర్ ఏర్పాటులో ల్యాండ్ కోల్పోయిన రైతులకు ఇక్కడ 20 ఎకరాలు అప్పనంగా కట్టబెట్టారనినీ బినామీల పేరున ఉన్న 20 ఎకరాల భూమిని తిరిగి తీసుకోమని ఎమ్మెల్యే చెపరూపూజారుల తరఫున న్యాయవాదివి నువ్వే కదా పూజారులకు దక్కింది అని కోర్టు చెప్పిందని చెబుతున్నారు కదా మరి మీరు పొజిషన్లకు ఎందుకు పోతలేరో చెప్పాలని ఎమ్మెల్యే ప్రశ్నించారునేను ఎమ్మెల్యే అయిన తర్వాత 2024 లో సంతస్థలం సంతకెటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రకి లెటర్ రాశారని ఇందుకు సంబంధించి రెవెన్యూ శాఖ మంత్రి కూడా జిల్లా కలెక్టర్కు ఆదేశాలు జారీ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారుఈ క్రమంలో పొజిషన్ను పూజారిలే ఉంటే దేవదాయ శాఖతో మాట్లాడి ఇందుకు సంబంధించిన సమస్యను పరిష్కరించేలా చూడాలని కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పారుఇదిలా నడుస్తుండగానే ఎమ్మెల్యేగా తానే పూజార్ల వద్దకు వెళ్లి సమస్య పరిష్కారానికి ప్రయత్నిద్దామని వెళ్లే క్రమంలో ఈ పాలకాడి పిల్లి ఆయన పూజారి తరుపు అడ్వకేట్ ఎమ్మెల్యేకి సహకరించొద్దని, మెసేజ్లు పెట్టిన దరిద్రుడు సంతపై మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు మెసేజ్లు పెట్టలేదని తడి బట్టలతో వేణుగోపాల స్వామి గుడిలోకి వచ్చి ప్రమాణం చేయాలని నేనైనా వస్తారని ఎమ్మెల్యే సవాలు విసిరారు ఇది జరిగిన ఆరు నెలల తర్వాత స్థల ఓనర్లమని ఎవరైతే చెబుతున్నారో వారు మాకు ఈ 15 ఎకరాలకు బదులుగా హైదరాబాద్ పట్టణ శివారులో ఎక్కడైనా స్థలం కేటాయించమని కోరుతూ లెటర్ రాశారని ఎమ్మెల్యే చెప్పారుమరి వారి తరఫున ఒకాలత్ పుచ్చుకున్న అడ్వకేట్ నువ్వే కదా మరి లెటర్ ఎందుకు రాయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే ప్రశ్నించారు వారు రాసించిన లెటర్ ఆధారంగానే దాన్ని బేస్ చేసుకుని నేను నా లెటర్ ఐడి పై అదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయినట్టు ఎమ్మెల్యే చెప్పారుదాంతో ప్రస్తుతం ఉన్న కలెక్టర్ పెబ్బేరు పరిధిలో ఎక్కడైనా స్థలం చూసి గిఫ్ట్ డిడికి తగ్గట్టుగా ల్యాండ్ కేటాయించడానికి చూస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారుమిగతా స్థలానికి సంబంధించిన విలువ 22 కోట్ల రూపాయలను ప్రభుత్వం తరఫున వస్తే అది ఎవరికీ ఇవ్వాలని మరో సందిగ్గం నెలకొన్నట్టు ఎమ్మెల్యే తెలిపారుకోర్టులో ఉన్న వ్యాజ్యం పరిష్కారమైన నాడు ఎవరికి స్థలం వస్తే వారికి అమౌంట్ అందజేద్దామని చెప్పినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారుఉన్నతాధికారులతో చర్చించి తీసుకున్న చివరి నిర్ణయం మీదని ఆయన చెప్పారుమెసేజ్లు పెట్టిన ఫోన్ నెంబర్ను విరగొట్టి చెరువులో పడిసిన వ్యక్తి ఎవరని ఆయన ప్రశ్నించారుదొంగ పనులు చేసిన వ్యక్తి కదా సిమ్ కార్డు పడేసేది అని ఆయన అన్నారుపెబ్బేరు సంత పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టులో నడుస్తోందని చిట్టచివరి వరకు అంతస్థలం పెబ్బేరు సంతకే దక్కేల చూస్తామని ఆయన అన్నారుమొన్న ఈ మధ్యన మెడికల్ కాలేజ్ దగ్గరికి వెళ్లారని ఇక్కడ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్ట రాదని నీతులు చెబుతున్నాడని ఆయన అన్నారుకరీవేన రిజర్వాయర్ ఏర్పాటులో ల్యాండ్ కోల్పోయిన రైతులకు ఇక్కడ 20 ఎకరాలు అప్పనంగా కట్టబెట్టారనినీ బినామీల పేరున ఉన్న 20 ఎకరాల భూమిని తిరిగి తీసుకోమని ఎమ్మెల్యే చెప్పారుఎప్పటినుంచో అక్కడ సాగులో ఉన్న రైతులను మెడబట్టి బయటికి గెంటేసి బినామీలకు ఎట్లా అమ్మావు ఆ స్థలాన్ని అది వాపస్ తీసుకురా అక్కడే మెడికల్ కాలేజ్ కడదామని ఆయన సవాల్ చేశారుఈ సమస్యలో ముఖ్యమంత్రి సోదరుని ఇన్వాల్వ్మెంట్ చేయడం మీకు సిగ్గులేని తనమని ఆయన దుయపడ్డారుమినీ ట్యాంకుల పేరు మీద బిల్లులు దొబ్బిన రండ ఎవరు బయటికి రావాలన్నారుకృష్ణానదిలో స్థలం కబ్జా చేసిన కబ్జాకోరు ఎవరో చెప్పాలి రెండు ఎకరాలు అడ్జస్ట్మెంట్ చేసుకుని కట్టుకున్న దరిద్రుడు నువ్వు నీతులు పలకడం సిగ్గుచేటని ఎమ్మెల్యే చెప్పారుదత్తపుత్రుడు పేరుపై రాయితీలు దొబ్బిన సన్నాసి ఎవరన్నారువీరాయపల్లిలో వేరుశనగ పరిశోధన కోసం పని చేస్తే బిల్లులు దొబ్బితున్నది నువ్వు కాదా అని ఎమ్మెల్యే విమర్శించారునిరుద్యోగులను హమాలి పని చేసుకోమని చెబితే నిరుద్యోగులంతా తిరగబడిన నాడు క్షమాపణ చెప్పిన వెధవ ఎవరు అని ఆయన అన్నారు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురుని మంగళవారం మరదలు అంటే చెప్పుతో కొడతానని చెప్పిన సిగ్గు లేకుండా తిరుగుతున్నావు చూడు నువ్వు రండ బతుకు బతుకుతున్నావు కెసిఆర్ కూతురుపూ చ్చ లేసిపోద్ది నిరంజన్ రెడ్డి అని వార్నింగ్ ఇచ్చిన సిగ్గులేకుండా బతుకుతున్న చూడ అది సిగ్గులేని జన్మ అంటేబడ్జెట్పై మాట్లాడడం నీకు తగదనితెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కోటి ఏడు లక్షల మందికి 5 ఐదు లక్షల ఇన్సూరెన్స్ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని ఎమ్మెల్యే చెప్పారు ఇంటర్మీడియట్ పిల్లలకు మధ్యాహ్న భోజనం రెండు లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే చెప్పారు2029లో సైతం తొక్కుకుంటూనే మళ్లీ ప్రభుత్వాన్ని ఫార్మ్ చేస్తామని మా ముఖ్యమంత్ర చెప్పిన మాట నిలబెడుతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు నా దగ్గర డీజిల్ కి కూడా డబ్బులు లేవు ఇవ్వండి మేఘ రెడ్డి అన్న రోజు నుండి ఈరోజు వరకు తన దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని ఇకపై ఇలాంటి పిచ్చి పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రతిది బయట పెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే హెచ్చరించారు కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, తిరుపతయ్య, పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మిత్రుడి తల్లి ఆరోగ్య పరిస్థితిని పరీక్షించిన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

**సుల్తానాబాద్, మార్చి-22 నేషనలిస్ట్ వాయిస్**

చిన్ననాటి మిత్రుడు తోటి క్లాస్మెంట్ తల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుండగా స్వయంగా వెళ్లి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, ఆదివారం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చిన్ననాటి మిత్రుడు అయిన లారీ యజమాని మోత్కు అంజయ్య తల్లి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వెళ్లి ఆమె ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకుని మెరుగైన చికిత్సను అందించాలని కోరారు. వారి వెంట తోటి మిత్రులు పలువురు ఉన్నారు..



# జల సంరక్షణ కోసం నడుంబిగించాలి

- నీటి ఎద్దడి శాశ్వత నివారణ చర్యలు ప్రజల చేతుల్లో నే...
- వర్షపు నీరును ఒడిసి పట్టండి .
- ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఏర్పాటు చేయండి .
- నగర మేయర్ కొలగని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**


వేసవి కాలంలో భూగర్భ జలాలు అడుగంటి పోయే పరిస్థితులు ఉన్నాయని, జల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, నీటి ఎద్దడి శాశ్వత నివారణ జల సంరక్షణతోనే సాధ్యమని, నీటిని సంరక్షించే బాధ్యత ప్రజల చేతుల్లోనే ఉందని నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఉదయం స్థానిక వైశ్య భవన్ లో మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ముందుగా సుజలాం సుఫలాం అనే గోడ ప్రతులని ఆవిష్కరించి మాట్లాడారు . ఎండాకాలం త్రాగునీరు లేక ఎంతోమందిప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వాన నీరు వృధాగా పోతున్న దానిని ఒడిసిపట్టుకోవాలనే ఆలోచన చేయకపోవడంతోనే, నేడు ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. నగరం లో ప్రతి ఒక్కరు తమ ఇంటిలో కచ్చితంగా ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలని అన్నారు. వ్యవసాయ భూముల్లో కూడా ఇంకుడు గుంతలు ఉంటే సాగునీరుకు ఇబ్బందులు ఉండమన్నారు. మానేరు పర్యావరణ సమితి అధ్యక్షులు తోట లక్ష్మణ రావు మాట్లాడుతూ పొలాలలో ఎండిపోయిన బోరు భావి చుట్టు ఇంకుడు గుంత ఏర్పాటు చేసుకోవచ్చునని, గుట్టల చుట్టు, బీడు భూముల చుట్టు కాంటూరు కంధకాలు త్రావ్వుకోవాలని, ప్రతి గ్రామం లో వాగుకు అడ్డంగా వాటర్ షెడ్ ప్రాజెక్ట్ నిర్మాణం చేసుకోవటం వలన భూగర్భ జలాలు పెరిగి నీటి కొరత తీరు తుందని అన్నారు. సర్వోదయ అధ్యక్షులు పెద్ది లక్ష్మీనారాయణ మాట్లాడు తూ కలుషిత నీరు త్రాగడం వలన లక్షలాది మంది ప్రజలు రోగాల భారిన పడుతున్నారని ,చాలా మంది చిన్న పిల్లలు చనిపోతున్నారని ,జలవనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో66 వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, మానేరు పర్యావరణ సమితి బాధ్యులు గంజి స్వరాజ్యబాబు,






సామ నారాయణ, కొమురవెల్లి వెంకటేశం, గంగిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిల్డింగ్ రూల్స్‌లో కీలక మార్పులు



TDR వినియోగంపై ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు 21 మీటర్లకు పైగా ఉన్న భవనాలు హై రైజ్‌గా గుర్తింపు 750-2000 చదరపు మీటర్ల ప్లాట్లలో.. 18-21 మీటర్ల భవనాలకు TDR తప్పనిసరి నాన్ హై రైజ్ బిల్డింగ్స్‌కు సెట్‌బ్యాక్ సడలింపు హై రైజ్ భవనాల్లో 10 శాతం వరకు.. సెట్‌బ్యాక్ రిలాక్సేషన్‌కు అనుమతి 2000 చ. మీ.పైగా ప్లాట్లలో అదనపు అంతస్తులకు అవకాశం 40 ఫీట్ రోడ్ దగ్గర 3 అదనపు అంతస్తులకు అనుమతి 60 ఫీట్ రోడ్ దగ్గర 4 అదనపు అంతస్తులకు అనుమతి 80 ఫీట్ రోడ్ దగ్గర 5 అదనపు అంతస్తులకు అనుమతి 10 అంతస్తులపైగా భవనాల్లో TDR వినియోగం తప్పనిసరి 20 అంతస్తులపైగా భవనాలకు 5 శాతం TDR లోడింగ్ బిల్డింగ్ అనుమతి సమయంలో 50 శాతంTDR సమర్పణ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌కు ముందు.. మిగతా 50 శాతంTDR సమర్పణ తప్పనిసరి

# వెలుగుమట్ల భూభాధితుల కోసం బిజెపి యుద్ధం

పేదల ఇళ్లను కూల్చి అన్యాయం చేసిన కాంగ్రెస్

ముగ్గురు మంత్రులు భూబకాసురులే వాసుదేవరావు ధీటైన విమర్శలు

**ఖమ్మం బ్యూరో, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన భూభాధితుల సమస్యపై బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు తీవ్రంగా స్పందించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తూ, ఈరోజు తన నివాసంలో నిర్వహించిన కీలక సమావేశంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన బాధితులు తమ సమస్యలను నేరుగా వాసుదేవ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతను దేవకి వాసుదేవరావు ఘాటుగా ఖండించారు. కొద్దిమందికి మాత్రమే ఇళ్లు కేటాయించి మిగతా అర్హులను పక్కనపెట్టడం అన్యాయమని మండిపడ్డారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చారో అక్కడే తిరిగి ఇళ్లు కట్టించే వరకు బిజెపి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో భూముల కబ్జాల అంశంపై కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వందల కోట్ల విలువైన భూములను పెద్దలు. ఆక్రమించుకుంటుండగా, గూడు లేని పేదలపై కఠిన వ్యవహరించడం అమానుషమని అన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, భూభాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని మార్గాల్లో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పేదలకు న్యాయం చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని ఇంకా ఇళ్లు రాని భూభాధితుల వివరాలను సమగ్రంగా సేకరించి, అవసరమైతే న్యాయపరమైన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశంలో భూభాధితుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.



# ఏప్రిల్ 1 నుంచి నయా ట్రాఫిక్ రూల్స్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 22, పినపాక ప్రతినిధి.**

హైదరాబాద్:వాహన యాజమానుల్లారా మీ వాహనంపై ట్రాఫిక్ చలాన్లు పెండింగ్ లో ఉన్నాయా? తర్వాత కట్టుకోవచ్చులే అని లైట్ తీసుకుంటున్నారా? ప్రభుత్వం ఎప్పుడైనా డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించినప్పుడు చూద్దాంలే అనుకుంటున్నారా?అయితే మీరు భారీ చిక్కుల్లో పడబోతున్నారు. ఏప్రిల్ 1, 2026 నుంచి ట్రాఫిక్ నిబంధనలు అస్స లు ఊహించని విధంగా కఠినం కాబోతున్నాయి. ఇకపై చలాన్లు కట్టకుండా తప్పించుకోవడం కుదరదు సరికదా.. మీ డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. తెలంగాణ వ్యాప్తం గా ఈ కొత్త రూల్స్‌ను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్న నయా రూల్స్ కేంద్ర మోటార్ వెహికల్ నిబంధనలకు అనుగుణం గా తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ నిబంధనలను భారీగా సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం, ఒక వాహనంపై ఏడాదికి 5 కంటే ఎక్కువ చలాన్లు ఉండి, వాటిని నిర్ణీత సమయంలోపు చెల్లించక పోతే.. ఆ వాహన యజ మాని డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ కూడా ఫ్రీజ్ చేయబడుతుంది.



# డా. మైపతి అరుణ్ కుమార్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న!!!

- ఆదివాసీ జేఏసీ మణుగూరు మండల అధ్యక్షులు శ్రీ సోడె రవికుమార్ దొర

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 22, పినపాక ప్రతినిధి.**

22-03-2026 ఈరోజు తుడుం దెబ్బ రాష్ట్ర- జిల్లా కమిటీ నిర్మాణాల లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కమిటీ ఎన్నిక కోసం బయలుదేరిన తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డా మైపతి అరుణ్ కుమార్ ను అక్రమంగా అరెస్ట్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న నాయకులు వెంటనే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ మైపతి అరుణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని మణుగూరు ఆదివాసి జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. విడుదల చేయకుంటే ఏజెన్సీ రణరంగంగా మారుతుందని హెచ్చరించారు. ఏజెన్సీలో ఆదివాసులు స్వేచ్ఛగా సమావేశాలు పెట్టుకునే హక్కు కూడా లేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అధికారాన్ని అడ్డం పెట్టుకొని కొంతమంది ఆదివాసీలపై చేస్తున్న దౌర్జన్యాన్ని ఆదివాసి జేఏసీ సంఘం చూస్తూ ఊరుకోదని త్వరలోనే దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం.



# సైకిల్ యాత్ర స్వామికి సన్మానం

**దండేపల్లి మార్చ్-22(నేషనలిస్ట్ వాయిస్ )**

జగిత్యాల జిల్లా బుగ్గరం మండలకేంద్రనికి చెందిన ఆగత్య అఘోరా స్వామి కాశి ప్రయోగరాజ్ కేదారినాథ్ కు ఆదివారం ఉదయం సైకిల్ యాత్ర మొదలు పెట్టి మధ్యాహ్నం 12,గంటలకు దండేపల్లి మండలం మ్యాదరిపేట కు చేరుకోగా స్థానిక శ్రీభక్తంజనేయస్వామి దేవాలయం వద్దకు చేరుకోగా గురుస్వామి అరుణ్ కుర్సెంగ ఆధ్వర్యంలో యాత్ర స్వామి ఆశీస్సులు అందుకున్న మ్యాదరిపేట హనుమాన్ స్వాములు అనంతరం శాలువాతో సన్మానించిన తేనెటి విందులో చేశారు ఈకార్యక్రమంలో హనుమాన్ స్వాములు మానస ఉయిక శ్రీకాంత్ భాస్కర్ వెంకటేష్ కిరణ్ పాల్గొన్నారు



# సమస్య పరిష్కాంరాని కై బహిరంగ సభ కు ముఖ్య అతిథిగా మద్దిశెట్టి

**భద్రాద్రి బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**

చలో ఆంధ్రప్రదేశ్ ఈనెల 25వ తారీకు ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ మహానగరంలో చర్మకారుల సమస్యల పరిష్కారానికై జరుగుతున్నటువంటి బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా మద్దిశేట్టి ని ఆహ్వానించిన చర్మకారుల సంఘం నాయకులు స్మాల్మీడియం ఇండస్ట్రియల్ వర్కర్స్ బోర్డ్ ఎమ్మెస్.సెమీ నేషనల్ డైరెక్టర్ అయినటువంటి మద్దిశెట్టినీ విజయవాడలో వర్కర్స్ కు సంబంధించిన మీటింగు కి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆదివారం వారి ఇంటిదగ్గర ఆహ్వానించారు



# ఉగాది నంది పురస్కారం అందుకున్న ప్రముఖ కోలాటం మాస్టర్ తోకల రమేష్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 22, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం లోని మల్లెలమడుగు గ్రామానికి చెందిన ప్రముఖ కోలాట మాస్టర్, కవి, గాయకుడు మరియు ఐటీసీ ఉద్యోగి. శ్రీ తోకల రమేష్ ఈరోజు ఖమ్మంలోని రాముల వారి ఆలయ ప్రాంగణంలోని రామగిరి ఫంక్షన్ హాల్ నందు అత్యంత వైభవంగా నిర్వహించిన ఉగాది స్వర్ణ నంది పురస్కారాల వేడుకలో ప్రతిష్టాత్మక "స్వర్ణ నంది ఉగాది పురస్కారం" అందుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదికపై ప్రముఖ దర్శకులు, రచయిత, నటులు, ఎన్. కాంతేశ్వరరావు సినీ రచయిత కోమాకుల సీతారాములు ఉత్తమ కవిరత్న తోటమళ్ళ సురేష్ బాబు ఈటీవీ పాడుతా తీయగా న్యాయ నిర్ణేత రాజబాబు ఆయనను సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి, స్వర్ణ నంది జ్ఞాపికను మరియు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, జీవితంలో ఎన్నో కష్టాలు పడుతూ , స్వయంకృషితో ఎదిగిన రమేష్ ఈరోజు తన రచనలు, జానపద కోలాటం ద్వారా సమాజంలో ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారని, ఐటీసీ ఉద్యోగిగా సామాజిక సేవలను అందిస్తూ, ప్రముఖ జానపద కోలాటం మాస్టర్ గా గ్రామీణ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుతూ, కొత్త తరాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, ఉద్యోగంతో పాటు కళా, సాహిత్య, సామాజిక సేవా రంగాల్లో ఆయన చేసిన కృషి విశేషమైనది కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తోకల రమేష్ మాట్లాడుతూ, "ఈ అవార్డు నా గురువులకు, ఐటీసీ వారికి అంకితం. నా గ్రామం, నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు. ఇకముందు కూడా కళా, సాహిత్య, సామాజిక సేవల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని సంకల్పిస్తున్నాను" అని తెలిపారు. స్వర్ణ నంది ఉగాది పురస్కారం అందుకోవడం ద్వారా తోకల రమేష్ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గ్రామస్తులు, తోటి ఉద్యోగులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఖమ్మం అధ్యక్షులు కురవిళ్ల ప్రవీణ్, బలగం ఫేమ్ కుర్తానందం, డాక్టర్ పాలకుర్తి కృష్ణ, కన్వీనర్ ప్రముఖ కమెడియన్ మొగిలి గుణకర్, కో కన్వీనర్ సినీ నటులు నాగ సాయి, డైరెక్టర్ రవి తోప్, గాయకులు కోదాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్ కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి**



తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు: మొన్న రాష్ట్ర శాసన సభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో రాష్ట్ర స్థాయి కేటాయింపులు కాకుండా, ప్రాంతాల వారీగా ఏ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్ని నిధులు కేటాయించారో శ్వేత పత్రం విడుదల చేయాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన ప్రాంత రైతాంగానికి నీళ్లు అందించే సీతారామ ప్రాజెక్టుకి కేటాయించిన 300 కోట్ల రూపాయిలు ఎలా సరిపోతాయి? ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎందుకు ఫ్లైఓవర్ బ్రిడ్జి మంజూరు చేయలేదు? ఖమ్మం జిల్లాకు ఎందుకు యూనివర్సిటీ మంజూరు చేయలేదు? మున్నూరు నదికి ఇరువైపులా ఎప్పుడు గోడ నిర్మిస్తారు? పల్లిపాడు గ్రామం నుండి గుబ్బగుర్తి మీదుగా ఏనుకూర్ వరకు ఎందుకు నాలుగు లైన్ల రోడ్ మంజూరు చేయలేదు? ముఖ్యమంత్రి కొడంగల్ నియోజకవర్గం లో కట్టినట్లు 1/70 ప్రాంతంలో ఉన్న ప్రతి మండలానికి రెండు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం తప్పు తెలుసుకుని రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలకు సమంగా విడుదల చేయాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం.

# మైనర్లకు పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరిక

**చిట్యాల మార్చి 22 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**


చిట్యాల మండల కేంద్రంలోని కిరాణా షాపు యజమానులతో చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన షాపు యజమానులకు పలు కీలక సూచనలు మరియు హెచ్చరికలు జారీ చేశారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న యువకులకు ఎట్టి పరిస్థితుల్లోనూ గుట్కా, సిగరెట్లు మరియు ఇతర పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదని ఎస్ఐ కఠినంగా ఆదేశించారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి మైనర్లకు మత్తు పదార్థాలు లేదా పొగాకు ఉత్పత్తులు విక్రయించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కిరాణా షాపు యజమాని తమ షాపు వద్ద మరియు షాపు పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా విధిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇది నేరాల నియంత్రణకు మరియు షాపుల భద్రతకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు మరియు యువతను వ్యసనాలకు దూరంగా ఉంచడానికి వ్యాపారస్తులందరూ పోలీసు వారికి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ సతీష్ కోరారు.



# కార్మికులపై కక్షసాధింపు చర్యలు ఆపాలి

**పెద్దపల్లి జిల్లా, మార్చి 22, నేషనలిస్ట్ వాయిస్‌ప్రతినిధి:**

పెద్దపల్లి కార్మిక అధికారిణి హేమలత తీరుపై భవన నిర్మాణ కార్మికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు న్యాయం చేయాల్సిన అధికారిణి వారిని వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ శనివారం చెన్నూర్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి కు దళిత బహుజన లేబర్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బొంకూరి కైలాసం మాట్లాడుతూ, పెద్దపల్లి కార్మిక అధికారిణి హేమలత ప్రభుత్వం నుంచి కార్మికులకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన బెనిఫిట్ బిల్లులను వరుసగా తిరస్కరిస్తూ, అనవసరపు అభ్యంతరాలతో కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు.ఈ విషయంపై గతంలోనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. సంబంధిత అధికారులను సంప్రదించినప్పటికీ, వారు మందలించిన తర్వాత కూడా అధికారిణి ప్రవర్తనలో మార్పు కనిపించలేదని పేర్కొన్నారు. అలాగే, గతంలో పెద్దపల్లి జిల్లా మంథనిలో విధులు నిర్వహించిన సమయంలో కార్మికుల తరపున మాట్లాడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు సహా పలు తప్పుడు కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. దీనివల్ల ప్రస్తుతం కార్మికుల్లో భయాందోళనలు నెలకొన్నాయని వివరించారు. కార్మికుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత కలిగిన అధికారిణి ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని, తక్షణమే ఆమెను బదిలీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ప్రయోజనాలను అర్హులైన కార్మికులకు వెంటనే అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవత వెలుగు అవార్డు గ్రహీత దార మధు తదితరులు పాల్గొన్నారు.



# "ప్రజల ఆశలు కాంగ్రెస్ బడ్జెట్ నిరాశలు"

- బీసీలకు హామీలు కేటాయింపులు మాత్రం కేవలం 3.86%"
- ఎస్సీ, ఎస్టీ వర్గాలపై 50% పైగా కోతలు ఇది ద్రోహం కాదు మరి ఏమిటి?"
- 4.5 లక్షల ఇళ్ల హామీ వాస్తవం మాత్రం కాగితాలపై మాత్రమే"
- నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు మాటల్లోనే బడ్జెట్‌లో జాడ లేదు"
- రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల అప్పులు అభివృద్ధి ఎక్కడ?"
- ప్రజల సంక్షేమం కంటే రాజకీయ ప్రయోజనాలు ఎక్కువ"
- కాంగ్రెస్ బడ్జెట్ ఒక అంకెల గారడీ ప్రజలను వంచించే 'పరాభవ బడ్జెట్'
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆగ్రహం



**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**


తెలంగాణ ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూసిన 202627 వార్షిక బడ్జెట్, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన విధానం ప్రజలకు తీవ్ర నిరాశను మిగిల్చింది. ఈ బడ్జెట్‌ను "కాకి లెక్కల బడ్జెట్"గా అభివర్ణిస్తూ, ఇది ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం అంకెల గారడీతో ప్రజలను మోసం చేసే ప్రయత్నమని తీవ్రంగా విమర్శించింది. రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటూ, అప్పుల ఊబిలోకి నెట్టే విధంగా ఈ బడ్జెట్ రూపుదిద్దుకున్నదని ఆదివారం ఉదయం తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పేర్కొన్నారు.ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "ఎస్సీ సంక్షేమం కోసం గత సంవత్సరం 40,232 కోట్లు ఈసారి 11,784 కోట్లు (70% భారీ కోత). ఎస్టీ సంక్షేమం: 17,169 కోట్లు 7,937 కోట్లు (54% కోత). బీసీ సంక్షేమం: 42% రిజర్వేషన్ల హామీ ఉన్నప్పటికీ, బడ్జెట్‌లో కేటాయింపు కేవలం 3.86% మాత్రమే. ఈ కోతలు సామాజిక న్యాయాన్ని తారుమారు చేస్తూ, వర్గాల అభివృద్ధి అవకాశాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి. ఆర్థిక శాఖకు కేటాయించిన 60,438 కోట్లలో 99.6% నిధులు పాత అప్పుల వడ్డీలు, జీతాలకు మాత్రమే వెళ్తున్నాయి. కొత్త అభివృద్ధి, మౌలిక వసతుల కోసం పైసా కూడా కేటాయించబడలేదు. రైతు భరోసా కింద 15,000 ఇస్తామని హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో పాత లెక్కలనే చూపించారు. మహాలక్ష్మి పథకం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో కార్మికులకు ఇవ్వాల్సిన 12,000 భృతి ఊసే లేదు. నిరుద్యోగ భృతి హామీ గాలిలో కలిసిపోయింది. గురుకులాల దుస్థితి, విద్యార్థుల మరణాలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేకపోతోంది. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో 2.80 లక్షల కోట్ల అప్పుతో కాళేశ్వరం, సీతారామ, మిషన్ భగీరథ, మెడికల్ కాలేజీలు, సెక్రటేరియట్ వంటి శాశ్వత ఆస్తులు నిర్మించబడ్డాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లోనే 3.75 లక్షల కోట్ల అప్పులు తెచ్చి, ప్రజలకు ప్రయోజనం లేకుండా ఖర్చు చేసింది. సీతారామ ప్రాజెక్టు: 90% పనులు పూర్తయినా, మిగిలిన పనులకు నిధులు కేటాయించకపోవడం రైతాంగాన్ని నిరాశలోకి నెట్టింది. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ, సీతారామ ప్రాజెక్టు, కొత్తగూడెం జిల్లా ఎర్త్ యూనివర్సిటీ నిధులు సాధించలేకపోవడం సిగ్గుచేటు. 202526 సంవత్సరం లో 3,04,965 కోట్లు; 202627 సంవత్సరం లో 3,24,234 కోట్లు. కేవలం 6.3% మాత్రమే రాష్ట్ర అవసరాలకు తగినంత కాదు. గృహ నిర్మాణం, ఉపాధి హామీలు పెద్దగా ప్రకటించబడ్డప్పటికీ, వాటి అమలుకు తగిన నిధుల పంపిణీ లేదు. రాజకీయ ప్రకటనలు, అంకెల ఆటలపై ఎక్కువ దృష్టి; మౌలిక వసతులు, సంక్షేమం, ఉపాధి వంటి అంశాలకు తగిన ప్రాధాన్యం లేదు. నిధుల మళ్లింపు, సింగరేణి ఫండ్స్ డైవర్షన్, భూముల తాకట్టుపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉపప్రణాళికలకు పునరుద్ధరించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని, సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, నిరుద్యోగ భృతి హామీల అమలుపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని, తెలంగాణ సంపదను ఢిల్లీకి పంపే విధానాన్ని ఆపి, రాష్ట్రాభివృద్ధికి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానం రూపొందించాలనీ బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. అలానే బిఆర్ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం, సమానత్వం, ప్రాంతీయ అభివృద్ధి కోసం నిలబడుతుంది. ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్‌పై రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఏకమై, తమ హక్కుల కోసం, తమ అభివృద్ధి కోసం పోరాడాలని ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, ఉన్నాం బ్రహ్మయ్య, వేముల వీరయ్య, సీనియర్ నాయకులు మరియు ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు బంక మల్లయ్య, గుండ్లపల్లి శేషగిరిరావు, బలుసు మురళి కృష్ణ, మొహమ్మద్ రఫీ, బురాన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మరియమ్మ కు నివాళులర్పించిన కాసాల జనార్ధన్ రెడ్డి

## పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 22**

నల్గొండ జిల్లా చండూరు మండలం గుండ్రపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తీగల సుభాష్ మాతృమూర్తి మరియమ్మ అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాసాల జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం సుభాష్ కుటుంబాన్ని పరామర్శించి మరియమ్మకు నివాళులర్పించారు. అనంతరం ఆయన పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ మెంబర్స్,కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

**చిట్యాల మార్చి 22 నేషనలిస్ట్ వాయిస్‌న్యూస్**

నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం,మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు రూ 18 లక్షల ఇరవై రెండు వేల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో , ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సమయంలో హాస్పటల్లో ఖర్చు కోసం సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రమాదాల బారిన, అత్యవసర వైద్య చికిత్సల కోసం నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రజాపాలన ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు ప్రవేశపెట్టిందని, అర్హులైన ప్రతి ఒక్కరు సీఎం సహాయనిధి సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుట్ల తిరుపతి మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డి కొమురయ్య మండల అధికారులు, సర్పంచులు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏవిఎం హైస్కూల్ పూర్వ విద్యార్థిని,విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**నేషనలిస్ట్ వాయిస్‌రామన్నపేట మండలం మార్చి 22**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఏవిఎం హైస్కూల్ 2000-2001 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు రామన్నపేట శివారులోని అమృతవనంలో ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ , గురువులను గౌరవించుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉయ్యాల రాములు ,గోపాల్ రెడ్డి, ఏనుగు లక్ష్మారెడ్డి , విద్యార్థిని, విద్యార్థులు మేడబోయిన ఉపేందర్ ఆవుల నరేందర్, గాదే సతీష్, గాదే రాము, నోముల చంద్రశేఖర్, నల్ల వెంకట్ రెడ్డి, ఆకవరపు ఉదయ్ కుమార్, అప్పం సంతోష్, కోనూరు లింగస్వామి, గుమ్ముల నర్సిరెడ్డి, మహేష్, కవిత, ప్రీతి, కవిత, హేమలత, మమత, సత్య శ్రీ, రాపోలు శ్యాంసుందర్, కొండా వెంకటేశం, శివకుమార్, రెవణాల సత్యనారాయణ, శ్రీకారం మథిన్, ఎస్కే మహబూబ్ జానీ, సునీత తదితరులు పాల్గొన్నారు .




# ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన బెల్లం శ్రీనివాస్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొర్లపాటి కరుణ బాలరాజు ఇందిరమ్మ ఇళ్లు స్లాబ్ కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ వారితో పాటు ఎర్రగడ్డ తాజా మాజీ సర్పంచ్ లు నల్లమల కీర్తన నిరన్ కుమార్, గడ్డికొప్పుల రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వున్నశీ సాగర్, గడ్డికొప్పుల వినోద రావు తదితరులు పాల్గొన్నారు..



# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి

డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ

మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.





# పద్మశాలీలు విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలి

తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**



ఖమ్మం : పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో 4వ వార్షికోత్సవం రిటైర్డ్ ఉద్యోగుల విభాగం అధ్యక్షుడు దుస్సా సత్యనారాయణ అధ్యక్షతన ఐఎంఏ హాల్ నందు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి పాల్గొని మాట్లాడారు . పద్మశాలి అంత ఐక్యంగా ఉండి విద్య , వైద్య , ఉపాధితో పాటు ఆర్థికంగా , రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు . జిల్లా ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు , రిటైర్డ్ ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి కొండల్ రావు లు పద్మశాలి సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు . ఈ కార్యక్రమంలో ఐ క్యాంపు , హెల్త్ క్యాంపు , మ్యాజిక్ షో మరియు రిటైర్డ్ ఉద్యోగులు & సింగర్ శ్రీలక్ష్మి చక్కని పాటలు పాడారు . అష్టలక్ష్మి కార్యక్రమం ద్వారా 8 మంది మహిళలకు లక్కీ డ్రా ద్వారా బహుమతి ప్రధానోత్సవం చేశారు . ఇటీవలే రిటైర్డ్ అయినా ఉద్యోగుల్ని సన్మానించడం జరిగినది . నిరుపేద పద్మశాలి కుటుంబంలో చనిపోయిన ఏనుగుల రాంబాయమ్మ కుటుంబానికి 8000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం జనార్ధన్ , బండారు శీను , యువజన విభాగ అధ్యక్ష కార్యదర్శులు సంపత్ , వీరభద్రం , మహిళా అధ్యక్షురాలు గడ్డం సునీత , వర్కింగ్ ప్రెసిడెంట్ విజయలక్ష్మి , కందుల రమాదేవి , రిటైర్డ్ ఉద్యోగుల కార్యవర్గ సభ్యులు కందుల సత్యనారాయణ , నాగేశ్వరరావు , అప్పారావు , పారుపల్లి సత్యనారాయణ , దేవరశెట్టి సత్యనారాయణ , ముసునూరు రామారావు , వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు .




# మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం

**మెట్ పల్లి నేషనలిస్ట్ వాయిస్(మార్చి22)**

మెట్‌పల్లి పట్టణంలోని విదిత్ రెడ్డి గార్డెన్స్‌లో కోరుట్ల నియోజకవర్గ పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, మాజీ జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావా వసంత సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్, డాక్టర్ జెఎన్ వెంకట్, పిల్లల వైద్య నిపుణులు జె. గంగాసాగర్, జిల్లా అధ్యక్షుడు వద్నాల రాజశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమాజ ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లు, చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, వార్డుల అభివృద్ధితో పాటు గ్రామాలలోకి కొత్తగా వచ్చే వ్యక్తులపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే యువత గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తగు చర్యలు తీసుకుని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.ఎన్. వెంకట్, డాక్టర్ పుప్పాల సాగర్ పటేల్, డాక్టర్ సంధ్యారాణి పటేల్, మెట్‌పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, నునుగొండ నరేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, చెదలు సత్యనారాయణ, మార్గం నరేష్, ఒజ్జెల శ్రీనివాస్, పుప్పాల నాగేష్, నోముల రమేష్, ఎశమేని గణేష్, జెట్టి





రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూభాధితుల కోసం బిజెపి యుద్ధం

పేదల ఇళ్లను కూల్చి అన్యాయం చేసిన కాంగ్రెస్

ముగ్గురు మంత్రులు భూబకాసురులే

వాసుదేవరావు ధీటైన విమర్శలు

**ఖమ్మం బ్యూరో, నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**

వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన భూభాధితుల సమస్యపై బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు తీవ్రంగా స్పందించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేస్తూ, ఈరోజు తన నివాసంలో నిర్వహించిన కీలక సమావేశంలో స్పష్టమైన హామీ ఇచ్చారు. సమావేశానికి హాజరైన బాధితులు తమ సమస్యలను నేరుగా వాసుదేవ రావు దృష్టికి తీసుకెళ్లారు. వెలుగుమట్లలో పేదల ఇళ్ల కూల్చివేతను దేవకి వాసుదేవరావు ఘాటుగా ఖండించారు. కొద్దిమందికి మాత్రమే ఇళ్లు కేటాయించి మిగతా అర్హులను పక్కనపెట్టడం అన్యాయమని మండిపడ్డారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చారో అక్కడే తిరిగి ఇళ్లు కట్టించే వరకు బిజెపి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో భూముల కబ్జాల అంశంపై కూడా ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వందల కోట్ల విలువైన భూములను పెద్దలు.ఆక్రమించుకుంటుండగా, గూడు లేని పేదలపై కఠిన వ్యవహరించడం అమానుషమని అన్నారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైందని, భూభాధితులకు న్యాయం జరిగే వరకు అన్ని మార్గాల్లో పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పేదలకు న్యాయం చేయడంలో ఎలాంటి రాజీ ఉండదని ఇంకా ఇళ్లు రాని భూభాధితుల వివరాలను సమగ్రంగా సేకరించి, అవసరమైతే న్యాయపరమైన పోరాటాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. సమావేశంలో భూభాధితుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.





# ఇందిరమ్మ బీమా పథకం ప్రజలందరికీ వరం

## - మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: అనంత చంద్రశేఖర్ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 22**

తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ బడ్జెట్ సమావేశంలో శాసనసభ సాక్షిగా డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క 2026 27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రంలోని ప్రజలందరికీ ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యాన్ని కల్పించడం పట్ల ప్రజల్లో ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం అవుతుందని నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఇంతటి అద్భుతమైన బడ్జెట్ తన జీవిత కాలంలో ఎప్పుడూ చూడలేదని,పేద ప్రజల పక్షాన నిలవడం ఒక్క కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందని,అందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలు అందుకుంటుందని, అదేవిధంగా ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రతి ఒక్క కుటుంబానికి వర్తింపజే యడం తెలంగాణ రాష్ట్రం మినహా మరే రాష్ట్రంలో సాధ్యమయ్యే పని కాదని, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు.జూన్ 2 నుండి ఇంటింటికి ఇందిరమ్మ ఐదు లక్షల బీమా సౌకర్యం ప్రారంభం అవుతుండడంతో కుటుంబంలో ఏ ఒక్కరు సహజ మరణం పొందిన ఆ కుటుంబానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఇందిరమ్మ బీమా పథకం అసరాగా నిలిచి భీమా మొత్తాన్ని అందజేస్తుందని చెప్పారు. అదేవిధంగా ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు అల్పాహారం అందించడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని,మూడు రోజులపాటు పాలు,మరో మూడు రోజుల పాటు రాగిజావను విద్యార్థులకు అందించి రక్తహీనత నుండి విద్యార్థులను ఆదుకుంటుందన్నారు.ఇప్పు టివరకు ప్రభుత్వ పాఠశా లలో చదువుకునే విద్యార్థు ఇకపై మధ్యాహ్న భోజనం అందజేస్తుండగా ఇంటర్మీడియట్ విద్యార్థు లకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని వర్తింప చేయడానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు జరిగిందని,రాష్ట్రంలోని మరో రెండు లక్షల మందికి కొత్తగా ఆసరా పెన్షన్లు అందించడానికి బడ్జెట్లో కేటాయింపులు జరపడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి అనంత చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్య క్రమంలో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి బడ్జెట్లో 50 వేల 717 కోట్లు కేటాయింపులు జరిపి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుకున్న నమ్మకాన్ని స్పష్టం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే పేద ప్రజలకు మేలు చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. డ్వాక్రా మహిళా సంఘాలకు 2000 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందజేసి వారి జీవితాలలో వెలుగు నింపడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఇది ప్రజల ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పడిన ప్రభుత్వం ప్రజా పాలన నడుస్తుంది అని తెలిపారు.మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజక వర్గంలో ఏ ఆపద వచ్చిన నేను ఉన్నానంటూ ఆపన్న హస్తం అందిస్తూ ఆరోగ్య పరంగా కంటి వైద్య శిబిరాలు ఆరోగ్య సమస్యలు వస్తె ఆదుకుంటూ పేదలకు దేవుడైతున్నాడు,అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంలో 2 మున్సిపాలిటిలు ఉంటే జనరల్ స్థానాల్లో బిసి లకు ఛైర్మెన్ పదవులు ఇచ్చి బిసి పక్షపాతిగా నిలిచిపోతున్నాడు.ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో మునుగోడు ఒక ప్రత్యేక స్థానం సంపాదించింది అని తెలియజేశారు.

# చేనేత రిలే నిరాహార దీక్ష పోస్టర్ విడుదల

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 22**

ఈనెల 25 తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరిగే రిలే నిరాహార దీక్షలో పాల్గొని,జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గంజి మురళి చేనేత కార్మికులను కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్,కరపత్రాలను శనివారం నల్గొండ జిల్లా చండూరులో ఆయన విడుదల చేశారు. చండూరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు రాపోలు వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కర్నాటి వెంకటేశం చండూరు చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు తిరందాసు శ్రీనివాసులు,చెరిపెల్లి రమేష్, గంజి అనిల్,వనం నిఖిల్, శిరందాసు వెంకన్న,సంతోష్, తిరందాసు శ్రీకాంత్,చెరిపెల్లి నాగేంద్ర,రావిరాల మారుతి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.



# శృంగేరి శారదా పీఠాదీశ్వర జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## శృంగేరి శారదా పీఠం లో ఉత్తరాధికారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి

## నారికేళ హవనం మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలోనూ పాల్గొన్న బండి సంజయ్





**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కర్ణాటక లోని శ్రీశ్రీశ్రీ శంకరాచార్య మహాసంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి శారదా పీఠాధిపతి అనంత శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి 76వ జయంతి ఉత్సవాల్లో కేంద్ర హోం సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శృంగేరి శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ నిర్వహించిన పలు ప్రత్యేక పూజల్లో సంజయ్ కుమార్ పాల్గొని స్వామి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పీఠాధిపతి జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణం లో విధుశేఖర భారతి స్వామీజీ నిర్వహించిన సహస్ర నారికేళ హవనం మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో కూడా కేంద్ర మంత్రి పాల్గొన్నారు. సహస్ర నారికేళ హవనం యజ్ఞం ప్రాసస్త్యం గురించి శృంగేరి పీఠం పూజారులు మంత్రికి వివరించారు. శ్రీ విధుశేఖర భారతి స్వామీజీ తన స్వహస్తాలతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కు సహస్ర నారికేళ హవనం మహాయజ్ఞం తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం బండి సంజయ్ శృంగేరి శారదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శృంగేరి పీఠ తెలంగాణ బాధ్యులు శ్రీ వ్యాసోజల రాధాకృష్ణ శర్మ కూడా పాల్గొన్నారు.

# అమిదుల్లా నగర్ లో ఘనంగా రంజాన్ వేడుకలు

## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ పసియుద్దిన్

**శంషాబాద్. మార్చ్ 22. నేషనలిస్ట్ వాయిస్.**

రంజాన్ వేడుకలను అమిదుల్లా నగర్ గ్రామంలో మైనార్టీలు ఘనంగా నిర్వహించారు. అమిదుల నగర్ గ్రామంలోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించారు . ప్రార్థనల అనంతరం ఒకరికొకరు అలైబలై చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ పసియుద్దిన్. ఇమామ్ ఆఫీజ్ మొహమ్మద్ ఫయీమ్ ఖాన్ స్థానిక ప్రజలకు రంజాన్ శు భాకాంక్షలు తెలియజేశారు . ఒకరికి ఒకరు షూర్ఖుర్మ అందజేసి ఈద్ ముబారక్ తెలియజేసుకున్నారు. పలువురు గ్రామస్తులు మైనార్టీ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పసియోద్దీన్ మాట్లాడుతూ రంజాన్ ఈద్ సోదర భావాన్ని సూచిస్తుందని నెల రోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షలు చేసిన అనంతరం అందరూ అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉండాలని సమాచారం ఇస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు గంగా జమున లాగా కలిసిమెలిసి ఉండాలని ఆయన కోరారు.





# ప్రముఖ కవి రఘునందన్ కు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవితా పురస్కారం

**తిరువూరు నేషనలిస్ట్ వాయిస్**

మన సమాజ అభివృద్ధికి రచయితలు, కవుల అవసరం ఉందని, రచనలు, కవిత్వం సమాజ అభివృద్ధికి దోహదపడతాయని ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు చలసాని వెంకట రామారావు అన్నారు. నూజివీడు అమర్ భవన్ లో రచయితల సంయుక్త సంఘం ఆధ్వర్యంలో తిరువూరు కు చెందిన ప్రముఖ కవి రేపాక రఘునందన కు ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా కవితా పురస్కారం అందజేశారు. ఏలూరు జిల్లా అభ్యుదయ రచయితల సంఘం, బహుజన రచయితల సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు మానవతా సేవా సమస్త లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన కవితాపురస్కారాన్ని 44 సంవత్సరాలుగా సాహితి, సాహిత్యంలో కృషిచేస్తున్న ప్రముఖ కవి పాక రఘునందన కు అందజేసినందుకు పలువురు కవులు, రచయితలు, సాహితి మిత్రులు హర్ష వెలబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అరసం కార్యదర్శి శిఖా ఆకాష్, కడలి సాహిత్య పత్రిక సంపాదకులు తంగిరాల సోనీ, కవులు ఈమని శేషయ్య, డి మోహన్ రావు, ఎస్ కె డి వి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇంద్రారెడ్డి కాలనీలో హనుమాన్ విగ్రహ పునర్ ప్రతిష్ట

## బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పునర్నిర్మానం చేసిన ఆలయంలో విగ్రహ పునర్ ప్రతిష్ట

**శంషాబాద్ మార్చి 22. నేషనలిస్ట్ వాయిస్.**



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ పట్టణం ఇంద్రారెడ్డి కాలనీలో ( జిహెచ్ఎంసి 119వ డివిజన్ ) పునర్నిర్మాణం జరిగిన హనుమాన్ దేవాలయంలో ఈనెల 25వ తేదీన విగ్రహ ప్రతిష్ట. స్వామి వారి ప్రాణ ప్రతిష్ట. ధ్వజస్తంభం అధిరోహణ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఉత్సవ నిర్వాహకుడు శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ తెలిపారు. ఇంద్రారెడ్డి కాలనీలో ఉన్న పురాతనమైన హనుమాన్ దేవాలయాన్ని అన్ని రంగులతో భక్తులకు సకల సౌకర్యాలతో నూతనంగా నిర్మించారు. బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ ఆలయ పునర్నిర్మాణం జరిగింది. సోమవారం నుండి స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్యన నిర్వహించనున్నారు. 25వ తేదీన జరిగే స్వామి వారి విగ్రహ పునర్ ప్రతిష్ట. ప్రాణ ప్రతిష్ట. నవగ్రహ మండపం ఏర్పాటు. ధ్వజస్తంభన అధిరోహణ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. స్వామి వారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని గోపాల్ యాదవ్ సూచించారు.



# గంభీరావుపేట మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి నర్సాగౌడ్ సతీమణి మల్లుగారి పద్మ కాంగ్రెస్ పార్టీ లో చేరారు

**నేషనలిస్ట్ వాయిస్జిల్లా ప్రతినిధి మార్చి 22**

ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ మల్లుగారి పద్మ గారి భర్త నర్సాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఉద్దేశం తో కాంగ్రెస్ పార్టీ లో చేరామని తెలిపారు, ఆశీర్వదించి గెలిపించిన గంభీరావుపేట గ్రామ ప్రజలు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యం కాబట్టి గంభీరావుపేట మాజీ ఎమ్మెల్యే కట్కమ్ మృత్యుమజయం ఆశీస్సులతో రాష్ట్ర మైనారిటీ వాక్ఫ్ బోర్డు అధ్యక్షులు అజమతుల్లా హుస్సేన్ సారద్యం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ వక్ఫ్ బోర్డు అధ్యక్షులు అజమతుల్లా హుస్సేన్, గంభీరావుపేట మాజీ శాసనసభ్యులు కట్కమ్ మృత్యుమజయం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, గ్రంథాలయ చేర్మెన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, ఆర్ టి ఎ మెంబర్ సంగీతం శ్రీనాథ్,గంభీరావుపేట మండల అధ్యక్షులు హమీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.



# సిసిటివి కెమెరాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

**చిట్యాల మార్చి 22 నేషనలిస్ట్ వాయిస్న్యూస్**

చిట్యాల మండల పరిధిలోని ఒడితల గ్రామంలో ప్రజల భద్రత, నేరాల నియంత్రణే లక్ష్యంగా చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు శాంతి భద్రతలు మరియు సామాజిక అంశాలపై పలు కీలక సూచనలు చేశారు.సిసిటివి కెమెరాల ఆవశ్యకత: గ్రామాల్లో నేరాల నివారణకు, దొంగతనాల అదుపునకు సిసిటివి కెమెరాలు మూడవ కన్నులా పనిచేస్తాయని ఎస్ఐ తెలిపారు. ప్రతి వీధిలో, ముఖ్య కూడళ్లలో కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చని ఆయన గ్రామస్తులకు వివరించారు.నేటి డిజిటల్ యుగంలో అమాయక ప్రజలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. తెలియని లింకులు క్లిక్ చేయవద్దని, ఓటిపిలు ఎవరికీ చెప్పకూడదని సూచించారు. ఏదైనా మోసం జరిగితే వెంటనే '1930' నంబర్కు ఫిర్యాదు చేయాలని కోరారు.మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణం చేయాలని తెలిపారు. గంజాయి, గుడుంబా రహిత గ్రామం:గ్రామంలో గంజాయి విక్రయాలు లేదా గుడుంబా తయారీ వంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఒడితల సర్పంచ్ భగవాన్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, హెడ్ కానిస్టేబుల్ యాకయ్య, కానిస్టేబుళ్లు సందీప్, లాల్ సింగ్, రంజిత్ మరియు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పెద్ద తూప్రా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**శంషాబాద్. మార్చ్ 22. నేషనలిస్ట్ వాయిస్ .**

15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న చిన్ననాటి స్నేహితులందరూ ఆనందోత్సవాల మధ్యన ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు . శంషాబాద్ మండలంలోని పెద్దతుప్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010 – 2011 బ్యాచ్ కు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు తమతో పాటు ఆడుతూ పాడుతూ చిలిపి చేష్టలు చేసిన చిన్ననాటి స్నేహితులందరూ ఒకే చోట భూమి గుడి తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు . పాఠశాల లో ఉన్న సమయంలో చేసిన అల్లరి చిల్లర పనులను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను శాలువా పూలమాలతో సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. చిన్ననాటి విద్యార్థులు అందరూ గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అలనాటి ప్రధానోపాధ్యాయులు కృష్ణ రావ్ ,ఉపాధ్యాయులు ఇమానియల్ ,శాలిని ,ప్రభాకర్ ,జోష్న ,మల్లికార్జున్ ,ప్రశాంత్ ,భవాని ,దాస్. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# యజమాని మరణిస్తే రూ.5 లక్షల భీమా సహాయం ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**పెద్దపల్లి జిల్లా, మార్చి 22 (నేషనలిస్ట్ వాయిస్ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 202627లో సామాన్య కుటుంబాల ప్రయోజనార్థం ప్రభుత్వం ప్రకటించిన "ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా" పథకాన్ని ప్రజలు హర్షంతో స్వాగతిస్తున్నారు. తెలుపు రేషన్ కార్డు (ఆహార భద్రత) కలిగిన కుటుంబాలలో ఇంటి యజమాని సహజ మరణం చెందినట్లయితే రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్న నిర్ణయం ప్రజలకు భరోసానిచ్చే చర్యగా నిలిచింది. ఆర్థిక శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమాహైదరాబ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సామాన్య ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రయోజనాలకు దోహదపడుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ సందర్భంగా కాల్వా శ్రీరాంపూర్‌కు చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక జిల్లా కార్యదర్శి జనగామ రవి మాట్లాడుతూ, ఈ భీమా పథకం నిజమైన పేదలకు చేరాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఆహార భద్రత కార్డులను పాన్ కార్డుతో అనుసంధానం చేసి, అధిక ఆదాయం కలిగిన వారిని గుర్తించి అనర్హులను తొలగించాలని సూచించారు.గతంలో అనర్హులు కూడా రేషన్ కార్డులు, పెన్షన్లు పొందడం వల్ల ప్రజా ధనం దుర్వినియోగం జరిగిన విషయాన్ని గుర్తుచేస్తూ, సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అర్హులైన వారికే పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హైదరాబాద్ నగరంలో అద్దె ఇళ్లలో మరణాలు సంభవించినప్పుడు కొంత మంది ఇంటి యజమానులు మృతదేహాలను ఇంటిలోకి అనుమతించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అమానుష చర్యలపై ప్రభుత్వం అవగాహన కల్పించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.దేశవ్యాప్తంగా ఇలాంటి పథకాలు అమలు చేస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పేదల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకత్వాన్ని అభినందించారు. జనగామ రవిజిల్లా కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదికకాల్వా శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లాకొలిపాక శ్రీనివాస్సామాజిక మాధ్యమ కార్యదర్శి, హైదరాబాద్



# మంగళవారం శంషాబాద్లో గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనం

## మండల కార్యదర్శి కొండ గణేష్ గౌడ్

**శంషాబాద్. మార్చి 22. నేషనలిస్ట్ వాయిస్.**
గౌడ కుల సోదరుల ఆత్మీయ సమ్మేళనం మంగళవారం శంషాబాద్ లో ఏర్పాటు చేసినట్లు మండల శాఖ కార్యదర్శి కొండ గణేష్ గౌడ్ తెలిపారు. శంషాబాద్ లోని తొండుపల్లి లోని ఎమ్. ఎస్. గార్డెన్ లో మంగళవారం ఉదయం 10 గంటలకు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండల గౌడ సంఘం అధ్యక్షుడు విట్టలయ్య గౌడ్. ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని గణేష్ గౌడ్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా స్థాయి సమావేశానికి గౌడ సోదరులందరూ భారీ సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత గౌడ సోదరులందరిపై ఉన్నదని అన్నారు.



# జాతరకు ముస్తాబౌతున్న నాగులమ్మ దేవాలయం

**కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్**
కోరుట్ల మండలం నాగులపేట గ్రామం లో గత వంద సంవత్సరాల క్రితం స్వయంగా వెలసిన నాగులమ్మ భక్తుల కొంగుబంగారైమై కోరిన కోరికలను తీర్చుతు ఉన్న నాగులమ్మ దేవాలయ జాతర మహోత్సవం రేపు అనగా సోమవారం రోజున నాగులాపేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించ బడుతుంది. జాతరకు రంగురంగుల విధ్యుత్ కాంతులలో విరాజిల్లుతు జాతర మహోత్సవా నికి సిద్దమౌతుందని దేవాలయ అధ్యక్ష, కోశాధికారి నాగరాజు, రామకృష్ణ లు తెలిపారు. కావున జాతర మహోత్సవానికి కోరుట్ల పట్టణ పరిసర గ్రామల ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరు. ఈ కార్యక్రమం లో లక్ష్మి నారాయణ, శ్రీనివాస్, సాగర్, చంద్రశేఖర్, శ్రీకాంత్, తిరుమల్, ఉదయ్, విశ్వతేజ, స్వామి, రాజరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు



# జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమితులైన కడారి రమేష్

**నేషనలిస్ట్ వాయిస్అడ్డగూడూర్ మండలం మర్చి 22**
యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా అడ్డగూడూరు పట్టణ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి రమేష్ నియమితులయ్యారు. అట్టి నియామక పత్రాన్ని ఆదివారం భువనగిరి వివేరా హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు బిర్ల ఐలయ్య గార్ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన శాసనసభ్యులు సామేలు మరియు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి కడారి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. గత ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిస్వార్థంగా పనిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అహర్నిశలు పనిచేసి మళ్లీ రాబోయే ఏ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కొరకు కృషి చేస్తానని అన్నారు



# యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మహేందర్ రెడ్డికి ఎగ్జిక్యూటివ్ మెంబర్ గుండాల నరసింహకు సన్మానం

**నేషనలిస్ట్ వాయిస్రామన్నపేట మండలం మార్చి 22**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన తిమ్మాపురం మహేందర్ రెడ్డిని జిల్లా జనరల్ సెక్రటరీగా, దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల నరసింహను ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికై భువనగిరిలో ఉన్న వివేరా హోటల్ లో ప్రమాణ స్వీకారం చేశారు. వారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం వారిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి పున్న జగన్మోహన్,మాజీ సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, తాళ్లపల్లి సత్తిరెడ్డి,పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, గుత్త నర్సిరెడ్డి, శంభాల వెంకన్న తదితరులు శాలువాతో కప్పి సన్మానించారు.



# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు - ఎమ్మెల్యే కోరం కనకయ్య

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 22.**
మండలంలో అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.ఆదివారం బయ్యారం మండలం జగత్రావు పేట గ్రామ పంచాయితి బీరోని మడవ గ్రామానికి చెందిన గంగరబోయిన కలమ్మ-సాయిలు ఇందిరమ్మ ఇళ్ళు పూర్తి అవ్వడంతో గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొని లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేయించారు.గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మోహన్ జీ తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,బయ్యారం సొసైటి మాజీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,కొత్త పేట సర్పంచ్ భుక్యా ప్రవిణ్ నాయక్,జగత్రావు పేట ఉప సర్పంచ్ తాటి నర్సింహరావు,మాజీ సర్పంచ్ కారం భాస్కర్,రామచంద్రపురం సర్పంచ్ వనితమంగిలాల్,కస్తూరినగరం సర్పంచ్ భుక్యా రవి,చర్లపల్లి సర్పంచ్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ ఫెయిర్

## ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**
ఖమ్మం : తెలంగాణ విద్య సమితి ఆధ్వర్యంలో స్వర్ణభారతి ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నగర మేయర్ పునకొల్లు నీరజ హాజరయ్యారు . వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగింది . ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ యూనివర్సిటీలు ఒకే వేదికలో పాల్గొనటం విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగం మరియు అన్ని వివరాలు తెలుసుకోవటనికి చక్కని అవకాశం అని అన్నారు . మారుతున్నా కాలాన్ని బట్టి విద్యార్థులు కోర్స్ ఎన్నుకోవడం పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు . ఈ కార్యక్రములో ఐసిఎఫ్ఏఐ మల్లారెడ్డి , కేఎల్ యూనివర్సిటీ , ఏఎంఐటివై పిపిఎస్ యు ఎన్ ఐ ఎం ఎస్ యూనివర్సిటీ తో పాటు పాలు యూనివర్సిటీలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమములో తెలంగాణ విద్య సమితి అధ్యక్షులు తారక్ గౌడ్ , కార్పొరేటర్ వైష్ణవి ప్రసన్నకుమార్ , అమరగని వెంకట్ గౌడ్ , నాగరాజు గౌడ్ , గణేష్ నాయక్ , వెంకి నాయుడు , మురళి , శ్రీనివాస్ గౌడ్ , శ్యామ్ రెడ్డి , వట్టికొండ శ్రీనివాస్ మరియు విద్యార్థలు తల్లిదండ్రులు పలువురు విద్యావంతులు పాల్గొన్నారు .




# నిరుపేదలకు కొండంత అండ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**నేషనలిస్ట్ వాయిస్ కోరుట్ల, మార్చి 22:**
తెలంగాణ రాష్ట్రంలో కడు నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా కొండంత అండగా నిలుస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. కోరుట్ల అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రమైన పట్టణంలోని జువ్వాడి భవన్ లో ఆదివారం కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామానికి చెందిన గుండవేని శ్రీనివాస్ అనారోగ్యానికి గురికాగా ఆసుపత్రిలో చికిత్స కోసం రూ. 4 లక్షల 50 వేల విలువ గల ఎల్ఓసి ని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అందజేశారు. బాధితుడు శ్రీనివాస్ కు ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు పేట సర్పంచ్ సరికెల లతికా నరేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, నాయకులు పత్తిపాక రాజు, సంద మహేష్, జాగర్ల మహేష్, ముస్కెమ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన జనరల్ సెక్రటరీ గా కిలారి అనిల్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ మార్చి 22**
ఖమ్మం జిల్లా నూతనంగా ,ఎన్నికైన జనరల్ సెక్రెటరీ గా, కిలారి అనిల్ , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం అనంతరం, ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నీ , కలిసి .పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియపరిచారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జనరల్ నూతన సెక్రెటరీ కిలారి అనిల్.



# కన్నుల పండుగగా శ్రీ రాధాకృష్ణ కళ్యాణం

**నేషనలిస్ట్ వాయిస్ మార్చి :కోరుట్ల, మార్చి 22:**
కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో శ్రీ రమణానంద మహర్షి గీతాశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి స్వాముల కరకమలంలచే ఆదివారం రాధాకృష్ణ ల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆశ్రమ 47 వార్షికోత్సవంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ యూత్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బండ్ల సరోజన, ఎల్లేటి పుల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తి తీర్చడమే పరమావధి: ఎమ్మెల్యే జీఎంఆర్

## తెల్లాపూర్‌లో కోటే హరీష్ ఆధ్వర్యంలో 5 చలివేంద్రాల ప్రారంభం

**రామచంద్రపురం/ నేషనలిస్ట్ వాయిస్:**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎండ తీవ్రతతో ఇబ్బంది పడుతున్న బాటసారుల దాహార్తిని తీర్చేందుకు తెల్లాపూర్ జిహెచ్ఎంసి పరిధిలో బిఆర్ఎస్ యువ నాయకుడు కోటే హరీష్ అభినందనీయమైన కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు ప్రధాన కేంద్రాలలో కోటే హరీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటే హరీష్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని మరియు మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. యువతకు స్ఫూర్తిప్రదాత కోటే హరీష్: ఎమ్మెల్యే ప్రశంసలు చలివేంద్రాలను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ: ప్రజల కష్టాలను గుర్తించి, వారి అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టడంలో కోటే హరీష్ ఎప్పుడూ ముందుంటారు. ఎండలు మండిపోతున్న ఈ తరుణంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం గొప్ప సంస్కారం.““హరీష్ లాంటి సేవా దృక్పథం కలిగిన యువ నాయకులు మన నియోజకవర్గానికి ఎంతో అవసరం. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రజల మనిషిగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.“ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ఇలాంటి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ఆశీస్సులే మాకు బలం: కోటే హరీష్ అనంతరం కోటే హరీష్ మాట్లాడుతూ.. తన పిలుపును మన్నించి కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు: “మా నాయకుడు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గారి అడుగుజాడల్లో నడుస్తూ, ప్రజా సేవ చేయడమే నా లక్ష్యం. ఎమ్మెల్యే గారి నిరంతర సహకారం, ఆశీస్సులతో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాను.“ “ఈ చలివేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు కొంచెమైనా ఊరట లభిస్తుందని ఆశిస్తున్నాను. సహకరించిన ప్రతి బిఆర్ఎస్ నాయకుడికి, మిత్రులకు ధన్యవాదాలు.“ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తెల్లాపూర్ యువకులు పాల్గొన్నారు.







## శాతవాహన వం శానికి ముద్దుబిడ్డ శాలివాహన చక్రవర్తి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

శాలివాహన చక్రవర్తి శాతవాహన వం శానికి మూల పురుషుడని, ప్రథమ ఆంధ్ర రాజే కాకుండా దక్షిణ భారతదేశ చక్రవర్తి గా కీర్తించబడ్డ మహావీరుడని, తెలుగు అధ్యాపకులు డా” జి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం నాడు శాతవాహన చక్రవర్తి జయంతి సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ క్రీస్తు శకం ఒకటవ శతాబ్దంలో శాలివాహన చక్రవర్తి దక్షిణ భారతదేశంలో అధిక రాజ్యాలను జయించి ఏకచత్రాధిపతిగా శాలివాహన చక్రవర్తిగా కీర్తి గడించారని, శాతవాహన వంశానికి ముద్దు బిడ్డగా పిలువబడ్డాడని మురళీకృష్ణ అన్నారు.



## బాగిర్తిపల్లిలో చింతల వెంకయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన నరేష్ గౌడ్

### మానవత్వాన్ని చాటుకున్న నరేష్ గౌడ్

### గ్రామ సేవలో భాగస్వామి నవ్వుతా

**చిన్న శంకరంపేట నేషనలిస్ట్ వాయిస్**

**మార్చి22 ఆదివారం**



చిన్న శంకరంపేట మండల పరిధిలోని బాగిర్తి పల్లి గ్రామ వాస్తవ్యులు చింతల వెంకయ్య హఠాత్తు మరణం సమాచారం తెలుసుకున్న నరేష్ గౌడ్ చింతల వెంకయ్య కుటుంబానికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం చేశారు మానవత్వాన్ని చాటుకున్న నరేష్ గౌడ్ గ్రామ ప్రజ సేవలో భాగస్వామిని అవుతా చింతల వెంకయ్య కన్నీరు మున్నీరైన కుటుంబ సభ్యులు కుటుంబానికి తీరని లోటు శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులు ఆత్మీయులు స్నేహితులు బంధువులు మీరు లేని లోటు కుటుంబానికి తీరనిది మీరు భౌతికంగా మా మధ్య ఇప్పుడు లేకపోయినా మా అందరి హృదయాల్లో ఎల్లవేళలా మెదులుతూనే ఉంటారు శోక చెప్తా హృదయాలతో మీకు ఇచ్చే హృదయపూర్వకంగా ఘన నివాళులు అర్పిస్తూ నీ ఆత్మకు శాంతికూరలని భగవంతుని ప్రార్థిస్తూ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రశాంత్ గౌడ్ ఈర్ల పోచయ్య కట్ట వెంకయ్య చింతల రమేష్ శేఖర్ తదితరులు ఉన్నారు



## మాదిగలపై కాంగ్రెస్ పార్టీలో వివక్ష ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆగ్రహం

### ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**



కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల కూర లక్ష్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నాగర్‌కర్నూల్ డీసీసీ జిల్లా కమిటీపై తీవ్ర విమర్శలు చేశారు. 32 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో జిల్లాలో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేవలం ఒక్కరికి మాత్రమే అవకాశం ఇవ్వడం మాదిగ జాతిని అవమానించడం అని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ, నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కన పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదని, మాదిగలను అణచివేసే విధానం అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాదిగలను కేవలం కూలీలు, డప్పు వాళ్లుగా మాత్రమే చూసే దృక్కోణం సరికాదని విమర్శించారు. మాదిగలకు కూడా నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిన నాయకులు ఇప్పుడు వారికి అవకాశాలు ఇవ్వడంలో వెనుకడుగు వేయడం తగదని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశ పూర్వకంగా మాదిగ నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందని, సామాజిక న్యాయం క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాగర్‌కర్నూల్ డీసీసీ కమిటీని రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులుగా మాదిగ నాయకులను నియమించడంతో పాటు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే అచ్చంపేట నుంచి ప్రారంభమయ్యే నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హెచ్చరించారు. మాదిగల ఆత్మగౌరవంతో ఆటలాడవద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## “టాక్స్‘ చెల్లించండి

### వనపర్తి పట్టణాభివృద్ధికి సహకరించండి!!

### మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్!!

**నేషనలిస్ట్ వాయిస్వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి పట్టణ పరిధిలోని 33 వార్డులలో గల పట్టణ వాసులందరికీ ముఖ్య విన్నపం . ప్రాపర్టీ టాక్స్ నల్లా ట్యాక్స్ వ్యాపార సముదాయాల లైసెన్సులకు సంబంధించిన టాక్స్...వీటికి సంబంధించి పెండింగ్లో ఉన్న టాక్సను సకాలంలో చెల్లించాలని సూచన రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలలో వనపర్తి మునిసిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు పట్టణ ప్రజల సహకారం ఎంతో అవసరంకావున టాక్సు చెల్లించని ప్రతి ఒక్కరు వెంటనే ట్యాక్స్ చల్లాలిచాల్సిందిగా మనవి

## బెతెస్దా ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)

**జమ్మికుంట 22 మార్చి నేషనలిస్ట్ వాయిస్**

జమ్మికుంట పట్టణ పరిధిలోని ఫైర్ స్టేషన్ సమీపంలో గల బెతెస్దా ప్రార్థన మందిరంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు. చర్చి పాస్టర్ అశోక్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన చైర్మన్ కు క్రైస్తవ సోదరులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాస్టర్ అశోక్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు:చిన్ననాటి స్నేహం: ప్రముఖ పాస్టర్ అశోక్ తనకు చిన్ననాటి నుండే పరిచయం ఉందని, ఆయన దేవునికి మరియు సమాజానికి చేస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు.కులమతాలకు అతీతంగా సేవ: తమ పాలకవర్గం రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా అభివృద్ధి పనుల్లో ముందుంటుందని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా తాను కూడా అందరినీ సమానంగా చూసే వ్యక్తినని తెలిపారు. అండగా ఉంటాం: మున్సిపల్ పరిధిలో క్రైస్తవ సోదరులకు లేదా చర్చికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా, ఒక సోదరుడిగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సమస్యల పరిష్కారంలో తాను ఎప్పుడూ ముందుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాతకాల మౌనిక అనిల్, కుతటి తిరుపతి, మంద రాధ, మంద రాజేష్ మరియు పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.





## లక్ష్మీపల్లి గ్రామంలో ఈరోజు నుండి ఎన్,ఆర్,ఈ,జి,ఎస్ సీసీ రోడ్డు పనులు ప్రారంభం

- గ్రామ సర్పంచు ఇటిక్యాల పెంటమ్మ
- మాజీ జడ్పిటిసి ఇటిక్యాల కృష్ణ ప్రసాద్ యాదవ్

**చిన్నంబావి మండలం నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో లక్ష్మీపల్లి గ్రామంలో అభివృద్ధి పనులు. లక్ష్మీపల్లి గ్రామంలో మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారి సహకారంతో ఎన్,ఆర్,ఈ,జి,ఎస్ నిధుల నుండి మంజూరైన సిసి రోడ్డు పనులను మన గ్రామ మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ నాయకత్వంలో వారీ మాతృమూర్తి లక్ష్మీపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ వారి ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ గోవుల మురళి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీసీ రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు నాయకత్వంలో మన గ్రామ సర్పంచ్ ఇటిక్యాల పెంటమ్మ నాయకత్వంలో లక్ష్మీపల్లి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సిసి రోడ్డు పనుల కాంట్రాక్టర్లు, పలుస రవీందర్ గౌడ్, ఇటిక్యాల భాస్కర్ యాదవ్, పాటి మీని శ్రీశైలం యాదవ్, ఇటిక్యాల శేఖర్ యాదవ్, మధుగం మహేష్ యాదవ్, ట్రాక్టర్ సాములు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మామూళ్ల మత్తులో బ్రేక్ ఇన్స్పెక్టర్

- ప్రమాదంలో వోల్వో డ్రైవర్లు...
- ఫిట్ నెస్ లేని వాహనాలకు అనుమతులు...
- ఓబీ కంపెనీలు..ఇసుక ర్యాంపుల వైపు చూడని అధికారులు...
- ఉపన్యాసాలకేనా నిబంధనలు...
- ఆర్టీఏ అధికారులు చర్యలు చేపట్టాలని పూనెం సరోజ డిమాండ్...

(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 22, పినపాక ప్రతినిధి.

మణుగూరు సింగరేణి ఏరియాలోని దుర్గ,గౌరవ్ ఓబీ కంపెనీలలో నడిచే వోల్వో వాహనాలు ఫిట్ నెస్ లేకుండానే ఎన్నో ఏళ్లుగా కాలం వెళ్లదీస్తున్నారని ఎటువంటి రక్షణ నియమాలను పాటించకుండానే ఓబీ కంపెనీల మణుగూరు ఏరియా బాధ్యులు వ్యవహరిస్తున్నారని మణుగూరు అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ ఆరోపించారు. వోల్వో వాహనాల్లో ఉండాల్సిన కనీస వసతులు కూడా లేకుండా డ్రైవర్ల చేత ప్రమాదకరమైన పనులు చేయించుకుంటున్నారని అన్నారు. డ్రైవర్లు కూర్చుని డ్రైవింగ్ చేసే సీట్లు కూడా సరిగా లేవన్నారు.ఫిట్ నెస్ లేని వాహనాలతో డ్రైవర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని కానీ డ్రైవర్లు ఎవరైనా నిజాలను బయటకు చెబితే ఉద్యోగం నుండి తీసేస్తామని కూడా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు.ఇదంతా చూడాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో కనీసం మణుగూరు రాకుండా ఓబీ కంపెనీల నిర్వాహకులకు సలాం కొడుతున్నారన్నారు.మరోవైపు రక్షణ చర్యలపై దృష్టి పెట్టాల్సిన అధికారులు నిద్ర నటిస్తున్నారని సరోజ ఆరోపించారు.ఓబీ కంపెనీల పరిస్థితి ఇలా ఉంటే ఇసుక ర్యాంపుల పరిస్థితి ఇంకా అగమ్యగోచరంగా ఉందన్నారు.ఇసుక ర్యాంపుల వద్దకు వచ్చే లారీ డ్రైవర్లు అధికంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారన్నారు.లారీల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత పడుతున్నా పట్టించుకునే వారే



కరువయ్యారన్నారు.లక్షల రూపాయల జీతాలు తీసుకునే కొందరు అక్రమ ధన దాహం వల్ల సామాన్య ప్రజలు ఎందుకు ఇబ్బందులు పడాలని ప్రశ్నించారు.డ్రైవర్లకు నియమ నిబంధనల పేరిట ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే సంబంధిత శాఖల అధికారులు ముశీదు ఓబీ కంపెనీల్లో ఉన్న వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కోరారు.మణుగూరు ఓబీ కంపెనీల్లో జరిగే అనేక ప్రమాదాలు బయటకు పొక్కకుండా అటు సింగరేణి అధికారులు ఓబీ నిర్వాహకులు జాగ్రత్తలు పడుతున్నారని ఆరోపించారు.అసలు బ్రేక్ ఇన్స్పెక్టర్ తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తే అసలు ప్రమాదాలకు తావే లేదన్నారు.ఇప్పటికైనా ఆర్టీఏ అధికారులు మణుగూరులోని ఓబీ కంపెనీలలోని ఫిట్నెస్ లేని వాహనాలను తొలగించి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు ఎండీ షబానా, కోరి శ్యామల, దేరంగుల సుజత, కన్నాపురం వసంత, రెడ్డిబోయిన రేణుక, కన్నాపురం శైలజ, హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు కల్మల్ చెరువు వాసి మామిడి రజిత

నేషనలిస్ట్ వాయిస్గరిడేపల్లి మండల ప్రతినిధి మార్చి 22:



గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మామిడి రత్నం ఎల్లమ్మ ద్వితీయ పుత్రిక, జనగాం జనరల్ హాస్పిటల్ స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న మామిడి రజిత భర్త కనకయ్య ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఏఐసిఎస్) జాతీయస్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర నుంచి ఎంపికయ్యారు. గత ఏడాది సెప్టెంబర్ లో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచారు. మార్చి 20 నుండి 25 వరకు న్యూఢిల్లీలో జరగనున్న వాలీబాల్ పోటీల్లో రాష్ట్రం తరపున ఆడుతున్నారు. జాతీయస్థాయి వాలీబాల్ సెలక్షన్ లో ఎంపికై గ్రామానికి మంచి పేరు తెచ్చినందుకు గ్రామ పెద్దలు, స్నేహితులు అభినందించారు.

# వెలుగుమట్ల బాధితులకు అండగా నిలబడ్డ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

## - ఏఐకేఎంఎస్ నందగిరి వెంకటేశ్వర్లు

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 22.



ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూ నిర్వాసితులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఖమ్మం పట్టణ బంద్ కు సిపిఎంఎల్ డెమోక్రసీ పిలుపునిచ్చింది. ఖమ్మం అంబేద్కర్ నగర్ లో శాంతియుతంగా బంద్ నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య,జిల్లా నాయకులు రాజేంద్రప్రసాద్, ప్రకాష్,కోల లక్ష్మీనారాయణ, మోహన్ రావు, జానకి,లక్ష్మి,వెంకన్న తదితరుల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బయ్యారం మండలానికి చెందిన అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు.ఇండ్లు లేని పేదలు అనేక ఇబ్బందులు పడుతూ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో గత పది సంవత్సరాల క్రితమే ఇండ్లు నిర్మాణం చేసుకొని జీవిస్తుంటే చెప్పా పెట్టకుండా ఎలాంటి హెచ్చరికలు లేకుండా ఇండ్లను కూల్చివేయడం అనాగరిక చర్య అని అన్నారు.కూల్చివేతలో ఇండ్లు కోల్పోయిన వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించి,ఇందిరమ్మ ఇళ్లను కట్టించాలని వారికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర హైకోర్టు ఇచ్చినటువంటి సూచనలను అమలు చేస్తూ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని,ఇండ్లు కోల్పోయిన వారందరినీ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.లేనియెడల ప్రజల కోపాగ్నికి గురికాక తప్ప హెచ్చరించారు.

# సర్పంచ్ లకు అభినందనీయులు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు - పోకల వెంకటేశ్వర్లు

నేషనలిస్ట్ వాయిస్ గరిడేపల్లి మండల ప్రతినిధి మార్చి 22:



గరిడేపల్లి మండలంలోని గానుగబండ, రంగాపురం, గ్రామాలలో సిపిఐ పార్టీ తరుపున పోటీచేసి సర్పంచ్ లుగా ఎన్నికైన కడియాల పద్మ అప్పయ్య,కట్టా కళ్యాణి అశోక్ లు వారి గ్రామాల్లో వున్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమని జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో మాట్లాడుతూ వారి గ్రామాలలో గ్రామ ప్రజలకు డ్రైనేజీ సమస్య లేకుండా ఎప్పటికప్పుడు డ్రైనేజీలు శుభ్రపరుస్తూ గ్రామాలు అంధకారం రాకుండా వీధిలైట్లు పోయిన వెంటనే వీధిలైట్లు వేయిస్తూ అలాగే వీధులను శుభ్రపరుస్తూ రహదారుల వెంట ఉన్న చెట్లను నరికిస్తూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా అన్ని బోర్లను రిపేర్ చేయించి వాడకంలోకి తీసుకురావటం ప్రజల కనీస అవసరాలను తీరుస్తూ పని చేయటం, పాలనపట్ల వారికున్న నిబద్ధతకు నిదర్శనమని ఆయన అన్నారు. అలాగే వీదులకు సీసీ రోడ్లు అవసరమో,డ్రైనేజీ లు అవసరము వున్నదో గుర్తించి, అందుకు సంబంధించిన ఎస్టిమేట్స్ తయారుచేసి పై అధికారులకు పంపించడం జరిగిందని అధికారులు అందుకు అనుగుణంగా నిధులను మంజూరు చేసి ఆ గ్రామాలు మరింత అభివృద్ధి చెందటానికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని అధికారులను ఆయన కోరారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రకటన పట్ల హర్షం

## - జగ్గుతండ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి

బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,మార్చి 22.



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రకటించడం పట్ల జగ్గుతండ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సియం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల బడ్జెట్ అని..ఆరోగ్యం..విద్య..సంక్షేమ రంగాల కు పెద్దపీట వేయడం శుభ సూచికమని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అని వీరస్వామి అన్నారు.ప్రజల ఆరోగ్య జీవిత బీమా కోసం ప్రభుత్వం పెద్దపీట వేసిందని అని అన్నారు.కోటి 15 లక్షల కుటుంబాలకు బీమా భరోసా కల్పిస్తూ..ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు ప్రకటించడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం అని ఇలాంటి మహత్తర మైన పథకం ఏ రాష్ట్రంలోను లేదన్నారు.రాష్ట్ర ప్రజల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్ ను రూపొందించి నూతన ఒరవడితో ముందుకు వెళ్లడం శుభ పరిణామం అని వీరస్వామి అన్నారు.

# అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం ఎమ్మెల్యే కూనంనేని నిరంతర కృషి

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమానికి సిపిఐ పార్టీ ఎల్లవేళలా కట్టుబడి ఉంటుంది
- కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల కోసం రూ. 15 లక్షల నిధులు మంజూరు
- బహుజన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా నియోజకవర్గంలో అభివృద్ధి పథకాలు
- అంబేద్కర్ ఆశయ సాధనలో ఐక్యమత్యంతో ముందుకు సాగాలి
- సామాజిక సేవా కార్యక్రమాల్లో కమ్యూనిటీ హాల్ కమిటీ క్రియాశీలక పాత్ర పోషించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 22.

కొత్తగూడెం: అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునర్ వైభవం కోసం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విశేషంగా కృషి చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూతన అధ్యక్షులు మందా హనుమంతు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన తొలి సమావేశానికి ఆయనతోపాటు కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాసాబీర్ పాషా మాట్లాడుతూ..అణగారిన వర్గాల ప్రయోజనాల కోసం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల సంక్షేమం కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాల్ అభివృద్ధి పనుల నిమిత్తం ఎమ్మెల్యే కూనంనేని ఇప్పటికే రూ. 15 లక్షల నిధులను మంజూరు చేశారని, భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి దీనిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బహుజన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు. సామాజిక చైతన్యం, పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో కమిటీ నాయకులు కూసపాటి శ్రీనివాస్, మద్దెల శివ కుమార్, సలిగంటి శ్రీనివాస్, కార్పొరేటర్ దాసరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ధర్మరాజు, కంచర్ల జమలయ్య, కమ్యూనిటీ హాల్ కమిటీ సభ్యులు మధుసూదన్, చిన్ని, పీక కృష్ణ, గుండా రమేష్, పాల్, భూపేష్, మహిళా సభ్యులు కనుకుంట్ల రాములమ్మ, కరీష రత్నకుమారి, మంద నిర్మల తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి సొంతఇల్లు ఆత్మగౌరవం ఆవుల రాజిరెడ్డి

- రుస్తుంపేట్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన
- నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్లు ఇంటింటా సౌభాగ్యం
- ప్రజల కోసమే ప్రజా పాలన

మెదక్ జిల్లా నేషనలిస్ట్ వాయిస్మార్చి22

పేదోడికి సొంత ఇల్లు ఆత్మగౌరవం అని రుస్తుంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు అట్టహాసంగా ప్రారంభించిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పాలన లో ఇందిరమ్మ ఇల్లు ఇంటింటా సౌభాగ్యమని ప్రజల కోసమే ప్రజా పాలన వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల కోసం ఎల్లవేళలా కృషి చేస్తారన్నారు మహిళ సాధికారత అన్ని సంక్షేమ పథకాలు అందరికి అందేలా కృషి చేస్తామన్నారు ఇందిరమ్మ ఇళ్ల ముఖ్య ఉద్దేశం సొంత స్థలం ఉన్నవారికి ఇలా నిర్మాణం పూర్తి చేయించి పేదల సొంతింటి కలను నిజం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని పేద నిరుపేద కుటుంబాలకు పక్క ఇళ్లను నిర్మించి ఇవ్వడం గతంలో పూరి గుడిసెలో పెద్ద ఇళ్ల లో కష్టాలు పడుతున్న వారికి గౌరవప్రదమైన జీవనం కల్పించడం పేదరికంలో ఉన్న కుటుంబాలకు మెరుగైన వసతి కల్పించి వారి జీవన ప్రమాణాలను పెంచడం కోసం కృషి చేస్తామని గృహ నిర్మాణాల పక్రియను వేగవంతం చేయాలని త్వరగా లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావాలని ముమ్మర ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు త్వర లో రెండో విడత ఇండ్ల మంజూరి విడుదల అవుతుందన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుర్రాల మల్లేశం మాజీ ఎంపిటిసి అశోక్ మాజీ సర్పంచ్ రాజు వార్డ్ సభ్యులు యువనేత కృష్ణ ముదిరాజ్ చక్రవర్తి బోవయ్య దుర్గాబాయి గోపాల్ మాజీ వార్డు సభ్యులు పోచయ్య శ్రీశైలం యువజన కాంగ్రెస్ నాయకులు మన్నె సురేష్ రమేష్ శేఖర్ నరేష్ అచ్చయ్య ఎల్లయ్య బాలరాజ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు







# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు
- గురువులే విద్యార్థుల భవిష్యత్తుకు దిక్సూచి

నేషనలిస్ట్ వాయిస్/చిన్నశంకరంపేట మార్చి22 ఆదివారం

చిన్న శంకరంపేట మండలంలోని సూరారం గ్రామంలో ఉన్నత పాఠశాలలో నందు 2003-04 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు .ముందుగా యాదగిరి సార్ మాట్లాడుతూ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు ఎందుకంటే విద్యార్థులు పదవ తరగతి తర్వాత వారి వారి అభిరుచులను అనుకూలంగా కోర్సులను తీసుకొని మంచి ఉన్నత స్థాయికి ఎదిగారని ఇప్పుడు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని అందరూ ఒకచోట చేరి వారి అభివృద్ధికి తోడ్పడినటువంటి స్కూల్ పరిసరాలను గుర్తుకు తెచ్చుకున్నారన్నారు ,వీరందరూ ప్రభుత్వ ఉద్యోగుల గాను ప్రైవేట్ ఉద్యోగుల గాను లేదా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ చేసుకొని మంచి అభివృద్ధికి సాధించడానికి స్కూల్లో ఉన్నటువంటి క్రమశిక్షణ ఉన్నంత బోధన తోడ్పాటును అందించడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. సంపాదన ఎంతో ముఖ్యము ఇతరులకు సహాయ పడడం వల్ల తల్లిదండ్రులకు చదివినటువంటి విద్యాసంస్థలకు మంచి పేరు వస్తుందని ఆయన తెలిపారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసినటువంటి విద్యార్థి సిహెచ్ నాగరాజు , మల్లేశం, ఆంజనేయులు, స్వామి, మాట్లాడుతూ మేము పూర్వ విద్యార్థుల సమ్మేళనాని ఏర్పాటు చేసుకొని మేమందరం ఒకచోట కలవటమే కాకుండా మా ఉపాధ్యాయులను స్మరించుకుంటూ వారు బోధించిన బోధనాలను గుర్తుకు తెచ్చుకుంటూ వారిని సన్మానించడం మా జీవితం ధన్యమైందని అన్నారు . పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు. హెచ్ఎం సాయి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ యాదగిరి సార్, మల్లేశం, వెంకటేశం, తిరుపతయ్య, జీవరత్నం, తెలుగు పండిత్ అనంత పద్మనాభ స్వామి, అటెండర్ మల్లేశం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.







# ‘తిమ్మరాజుపల్లి టీవీ’ రిలీజ్ డేట్ ఫిక్స్

న్యూ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్‌తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్ పై నిర్మిస్తున్న సినిమా ‘తిమ్మరాజుపల్లి టీవీ’. సాయి తేజ్, వేద జలంధర్ హీరో, హీరోయిన్స్‌గా, వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో సాగే పీరియాడిక్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా ఏప్రిల్ 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర గ్రాండ్ రివీల్ ఈవెంట్ నిర్వహించారు. డైరెక్టర్ వి.మునిరాజు మాట్లాడుతూ,’నాపై నమ్మకం ఉంచి ఈ సినిమా డైరెక్ట్ చేసే అవకాశం కల్పించిన కిరణ్‌కు థ్యాంక్స్. మనం ఎంత మంచి కథ రాసినా, అది పర్‌ఫార్మ్ చేసే ఆర్టిస్టులు కావాలి. ఒక నాటకం చూసి ఈ కాస్టింగ్ అందరినీ సెలెక్ట్ చేసుకున్నాను. వాళ్లంతా అద్భుతంగా పర్‌ఫార్మ్ చేశారు. టెక్నికల్‌గా ప్రతి ఒక్కరూ సపోర్ట్ చేశారు. ఈ మూవీ చూస్తూ ఆ ప్రపంచంలోకి వెళ్తారు.

ఎంటర్‌టైన్‌మెంట్, సస్పెన్స్‌తో పాటు ఎమోషన్‌కు గురవుతారు’ అని అన్నారు. ‘మునిరాజు మా మూవీస్‌కు ఆన్ లైన్ ఎడిటింగ్ చేసేవాడు. అతను చేసిన ఎడిటింగ్ చూస్తుంటే ఆకట్టుకునేలా ఉండేది. ఇండస్ట్రీలో నీ గోల్ ఏంటి అని అడిగాను. డైరెక్టర్ కావాలని ఉందని చెప్పాడు. ఏదైనా కథ ఉంటే చెప్పు అన్నాను. అప్పటికి డబ్బులు లేవు, సినిమా చేస్తానో లేదో తెలియదు. నా చిన్నప్పుడు మా ఊరిలో ఒకే టీవీ ఉండేది. ఊరి వాళ్లంతా ఆ ఇంటికి వెళ్లి టీవీ చూసేవారు. అలాంటి సంఘటన ముని వాళ్ల ఊరిలో ఒకటి జరిగింది. శివరాత్రి పండక్కి మూడు రోజులు టీవీ అద్దెకు తీసుకొచ్చి ఊరి వాళ్లంతా కలిసి సినిమాలు చూస్తూ సెలబ్రేట్ చేసుకున్నారట. ఇది ప్యూర్‌గా, హానెస్ట్‌గా మేమంతా చేసిన ప్రయత్నం. చిన్న బడ్జెట్‌లో చిన్న స్టోరీ లైన్‌తో మేము చేసిన చిత్రమిది. ఏప్రిల్ 17న సినిమా రిలీజ్ చేస్తున్నాం. ఈ సమ్మర్ హాలీడేస్‌లో మీరు మా మూవీ చూస్తూ ఆ ఊరు ప్రజల క్యారెక్టర్స్‌తో కనెక్ట్ అవుతారు’ అని నిర్మాత, హీరో కిరణ్ అబ్బవరం చెప్పారు.



# వినోదం, భావోద్వేగాల ‘బ్యాండ్ మేళం’

మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్ మీద కోన వెంకట్ రూపొందించిన చిత్రం ‘బ్యాండ్ మేళం’. సతీష్ జవ్వాజీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో హర్ష్ రోషన్, శ్రీదేవీ జంటగా నటించారు. కావ్య, శ్రావ్య నిర్మాతలు. ఈనెల 26న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ట్రైలర్‌ను అగ్ర కథానాయకుడు చిరంజీవి విడుదల చేసి, చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు. యూత్ అండ్ ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కనెక్ట్ అయ్యే లవ్‌స్టోరీగా దీన్ని రూపొందించారు. హీరో, హీరోయిన్ మధ్య ఉండే ప్రేమ, గిల్లికజ్జాలను హత్తుకునేలా రూపొందించారు. హీరో హర్ష్ రోషన్ తన మరదలైన హీరోయిన్ ప్రేమను గెలవటానికి ఏం చేశాడు? తనకు ఎదురైన ఇబ్బందులేంటి? వాటిని ఎలా అధిగమించాడు? అనే అంశాలతో బ్యాండ్ మేళం సినిమా రూపొందినట్లు తెలుస్తోంది. తాజాగా ట్రైలర్‌తో సినిమాపై మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయి. శివరాజు ప్రణవ్ ఈ చిత్రానికి సహ నిర్మాతగా వ్యవహరించారు.



# ‘ప్రేయసిరావే’ రేంజ్ హిట్ ఖాయం

రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణి చందన ప్రధాన పాత్రల్లో దర్శకుడు మహేష్ చంద్ర రూపొందించిన చిత్రం ‘పిఠాపురంలో’. దీనికి ఉప శీర్షిక ‘అలా మొదలైంది’. మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్‌పై దుండిగళ్ళ బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్.ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి ‘ప్రేయసి రావే’ టీంతోపాటు హీరో శ్రీకాంత్, పృథ్వీ, శివాజీ రాజా, ఎంఎం శ్రీలేఖ ముఖ్య అతిథులుగా విచ్చేశారు.

హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, ”ప్రేయసి రావే’ కంటే ముందు నేను చేసిన కొన్ని చిత్రాలు సరిగ్గా ఆడలేదు. చంద్ర మహేష్ నాతో తీసిన ‘ప్రేయసి రావే’ అద్భుతమైన విజయం సాధించింది. ఈ సినిమా కథ గురించి కూడా నాకు మహేష్ చెప్పాడు. మూడు డిఫరెంట్ కథలతో ఈ మూవీని అద్భుతంగా తీశాడని అర్థం అవుతోంది. పిల్లలు, తల్లిదండ్రులు కలిసి ఈ సినిమాని చూడాలి. ఈ మూవీ మా ‘ప్రేయసిరావే’ రేంజ్‌లో హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను’ అన్ని అన్నారు. ”ప్రేయసి రావే’ నాకు ఈ లైఫ్ ఇచ్చింది. ఆ టీంతో ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ అవ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది. ‘ప్రేయసి రావే 2’ కథ కూడా రెడీ చేశాను. ‘ప్రేయసి రావే’ చిత్రీకరణ సమయంలో ఎలాంటి ఫీల్ అయితే వచ్చిందో.. ‘పిఠాపురంలో అలా మొదలైంది’ ట్రైలర్‌లోనూ అదే ఫీలింగ్ వచ్చింది. ఇప్పటి వరకు మూవీని చూసిన ప్రతీ ఒక్కరూ క్లైమాక్స్‌కి ఎమోషనల్ అయ్యారు. ముగ్గురు హీరోలు, ముగ్గురు హీరోయిన్లు అద్భుతంగా నటించారు. శ్రీరామ్ గొప్ప డైలాగ్స్ రాశారు. ముగ్గురు నిర్మాతలు నాకెంతో సహకరించారు. ప్రతీ ఇంట్లో జరిగే సంఘటనలతోనే ఈ మూవీని చేశాం. సినిమాని చూస్తే ఇది మా ఇంట్లోనే జరిగినట్టు ఉందే అని ఫీల్ అవుతారు’ అని దర్శకుడు మహేష్ చంద్ర చెప్పారు.




# భిన్నంగా ‘వంద దేవుళ్లు’

విజయ్ ఆంటోని, దర్శకుడు శశి కాంబోలో వచ్చిన ‘బిచ్చగాడు’ చిత్రం ఎన్ని రికార్డుల్ని క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మళ్లీ ఇన్నేళ్ల తరువాత ఈ కాంబోలో ‘వంద దేవుళ్లు’ అనే చిత్రం రాబోతోంది. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో.. సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో విజయ్ ఆంటోని, స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు ముఖ్య పాత్రల్ని పోషిస్తున్నారు. తాజాగా విష్ణు మంచు ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. చెరుకు తోటలో విజయ్ ఆంటోనీ కత్తి పట్టుకున్న తీరు, వెనకాలే స్వాసిక మాసీ లుక్‌తో ఉన్న ఈ పోస్టర్ అందర్నీ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# 500 కోట్ల క్లబ్‌లోకి ధురంధర్-2

రణవీర్ సింగ్ హీరోగా ఆదిత్య ధర్ డైరెక్షన్‌లో వచ్చిన ‘ధురంధర్ 2’ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ప్రకారం ఈ సినిమా కేవలం 3 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ₹500 కోట్ల గ్రాస్ మైల్‌స్టోన్‌ని దాటింది. ఇండియాలో ₹339 కోట్ల నెట్ కలెక్షన్లు సాధించగా ఓవర్సీస్ మార్కెట్‌లో ₹96 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. స్పై థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ సినిమాకు భారీ ఆక్యుపెన్సీ లభిస్తోంది.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656